జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 04 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 119 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: ప్రథమ - 07:40:49 వరకు నక్షత్రంపూర్వాషాఢ - 06:52:06 వరకు కరణంకౌలవ - 07:40:49 వరకు, తైతిల - 20:42:27 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 16:03:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## విదేశీ పేరున్నంత మాత్రాన హిందువు కాదంటే ఎలా

### మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు

చెన్నై,జూలై3(ప్రజాజ్యోతి): మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. విదేశీ పేరు, పౌరసత్వం ఉన్నంత మాత్రాన హిందూ గుర్తింపును నిరాకరించలేమని తేల్చి చెప్పింది. హిందూ మతాన్ని స్వీకరించడానికి ఎలాంటి సర్టిఫికెట్లు, ప్రత్యేక వేడుకలు అవసరం లేదని మద్రాస్

మిగతా1 2లో..

## తెలంగాణ ఉద్యమకారులతో విస్తృత సంప్రదింపులు

### 6న భేటీకి ఓయూ జెఏసి విద్యార్థి నాయకులకు ఆహ్వానం

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారి సంక్షేమానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి సిఫార్సులు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ

మిగతా 2లో..

# వేలకోట్ల బకాయిలు



### బిఆర్ఎస్ అప్పులు అక్షరాలా రూ. 8,21,651 కోట్లు

అనేక సంస్థలకు వేలకోట్ల బకాయిలు పెట్టిన ఘనులు

చేసిన తప్పలను కప్పిపుచ్చుకునేందుకు డ్రామాలు

నాటి అప్పులు, తప్పలపై కేసీఆర్ స్పందించాలి

హరీష్ రావు అబద్దాలను కట్టిపెడితే మంచిది

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ వార్నింగ్

**రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాజీ మంత్రి హరీశ్ రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము చేసిన అప్పులను, అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్ రావు ఇద్దరూ ప్రజా ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగుతున్నారని మండిపడ్డారు. సింగరేణి సంస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు సంక్షోభంలోకి నెట్టిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు సింగరేణి ప్రాంతాల్లో తిరుగుతూ మళ్లీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. సింగరేణి నుంచి కేజీ బొగ్గు కూడా బయటకు వెళ్లే అవకాశం లేదని చెప్తూనే గతంలో జరిగిన బొగ్గు మాయం ఆరోపణలపై తాము సీరియస్‌గా ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.**

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): గత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో చేసిన భారీ అప్పులు, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుతం లేనిపోని అబద్దాలను ప్రచారం చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన తప్పులను తక్కువ చేసి చూపించేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రయత్నిస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. మంత్రిగా పనిచేసిన విషయాన్ని మరిచిపోయి హరీశ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్పష్టమైన లెక్కలను బయటపెట్టిన ఆయన.. గత పాలకులు రాష్ట్రంపై సుమారు రూ. 8,21,651 కోట్ల అప్పులు , బకాయిల భారాన్ని మిగిల్చారని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం ఎంతో శ్రమతో క్రమబద్ధీకరిస్తోందని వెల్లడించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన భోజనం, బట్టలు , కనీస సౌకర్యాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తమ ప్రభుత్వం వచ్చాకే విద్యా సంస్థల్లోని వసతులను మెరుగుపరిచి సంక్షేమానికి పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను డీప్యూటీ సీఎం తీవ్రంగా ఖండించారు. బొగ్గు గనుల కేటాయింపులు, ఉత్పత్తికి సంబంధించి గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించి సంస్థను నష్టాల్లోకి నెట్టిందని, ప్రస్తుత ప్రభుత్వం సింగరేణిని కాపాడుకోవడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని వివరించారు. సింగరేణిలో జరిగిన గత ప్రభుత్వ కాలపు అక్రమ వ్యవహారాలపై తాము విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ప్రకటించారు.

మిగతా 2లో..

## రండి అప్పల సంగతి తేలుస్తా

అబద్ధాలతో ప్రజలను మభ్య పెట్టలేరు

మరోమారు హరీష్ రావుకు జూపల్లి సవాల్

ప్రెస్‌క్లబ్‌కు వెళ్ళిన జూపల్లి కృష్ణారావు

సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే వచ్చానని వెల్లడి

అబద్ధాల లేఖలతో ప్రచారం చేస్తున్న హరీష్ రావు

బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి



హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): తెలంగాణ అప్పులపై మంత్రి జూపల్లి కృష్ణారావు చర్చకు మరోమారు సిద్ధమయ్యారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని.. సాయంత్రం 5 గంటలకు వస్తానని బీఆర్ఎస్ నేతలకు మరోసారి సవాల్ విసిరారు. 'మీరు సిద్ధమైతే ముందే చెప్పండి. నా లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తా. మీ లెక్కలు తప్పు అయితే రాజీనామా చేస్తారా? బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? కేసీఆర్ రాకపోతే జూపల్లి చెప్తున్న లెక్కలు తప్పని మీడియాతో చెప్పమనండి. ఖబడ్దార్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. పాలమూరు పౌరుషమా? కల్వకుంట్ల పౌరుషమా చూసుకుందాం' అంటూ ఛాలెంజ్ చేశారు. 'నేనెక్కడికీ పారిపోలేదు. పారిపోయే లక్షణం నాకు లేదు. నా మాటకు కట్టుబడి

మిగతా 2లో..

# పచ్చి అబద్ధాలు

అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు

పూటకో మాట.. రోజుకో అడ్రస్‌లా జూపల్లి తీరు

విమర్శలు గుప్పించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

బిఆర్ఎస్ హయాం అప్పలపై తప్పుడు ప్రచారం

తొమ్మిదిన్నరేళ్లలో రుణాలు రూ.4.17 లక్షల కోట్లే

మంత్రి జూపల్లి కృష్ణారావుకు హరీష్ రావు లేఖ



సంగారెడ్డి,జూలై3(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేసిన అప్పుల విషయంలో అబద్దాలు చెప్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన ఎస్ఐఆర్ పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో చేసిన అప్పు

మిగతా 2లో..



## అమర్‌నాథ్ యాత్రికులకు మోడీ శుభాకాంక్షలు

యాత్రలో పాల్గొనడం గొప్ప అనుభూతిగా వెల్లడి

యాత్రలో జాగ్రత్తలు పాటించాలంటూ ఎక్స్ వేదికగా పిలుపు

న్యూఢిల్లీ,జూలై 3(ప్రజాజ్యోతి): అమర్‌నాథ్ యాత్రను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర యాత్రను ఒక 'గొప్ప భాగ్యం'గా అభివర్ణించిన ప్రధాని, భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో, బాధ్యతాయుతమైన జాతీయ భావనతో భక్తులు ఈ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. శివభక్తులను ఉద్దేశించి రాసిన లేఖను ఎక్స్ వేదికగా

మిగతా 12లో..

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల నటన అద్భుతం

కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): కాంగ్రెస్, భారాస నేతల నటన అద్భుతంగా ఉందని, బిగ్‌బాస్ షోను తలపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. ప్రజలు మీ నాటకాలు చూసి నవ్వుకుంటున్నారు. అబద్దాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే రెండు పార్టీలూ అర్హత సాధిస్తాయని అన్నారు. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రండి. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ఆధ్వర్యంలో తేదీ, సమయం, వేదిక నిర్ణయిస్తాం. కాంగ్రెస్, భారాస పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం సిద్ధం. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం.

మిగతా 12లో..

## రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణం

ఈ జూలై నెలలో 10 ప్యాకేజీల పనులు ప్రారంభం

నల్లగొండ-మహబూబ్ నగర్ రోడ్డు పనుల్లో వేగం పెంచాలి

వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు

6న కరీంనగర్ జిల్లా హ్యామ్ రోడ్ల పనులకు శంకుస్థాపన

హై కోర్టు భవనం,ఉస్మానియా ఆసుపత్రి డిసెంబర్ కల్లా పూర్తి కావాలి

టిమ్స్,నిమ్స్,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పూర్తి చేయండి

ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ,కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలి

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై కఠిన చర్యలు తప్పవు

ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో 'న భూతో న భవిష్యతి' రీతిలో రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణానికి సంకల్పించామని,అందులో భాగంగా జూన్ 28న నల్లగొండ జిల్లా కనగల్ వేదికగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్ర హ్యామ్ రోడ్ల పనుల పైలాన్ ఆవిష్కరణ చేసుకుని,పనులు ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ఏ మూలన చూసిన నాణ్యమైన ఆర్ అండ్ బి డబుల్ రోడ్లు వినియోగంలోకి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 'మంచి రోడ్డు - ప్రగతికి సూచిక' అని తాను బలంగా విశ్వసిస్తానని, దీంతో పల్లె పట్టణాలకు కనెక్టివిటీ పెరిగి,గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే స్థానికంగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై డా.బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి

మిగతా 12లో..

## పాకిస్థాన్‌లో లోయలో పడ్డ బస్సు

40మంది ప్రయాణికుల దుర్మరణం



ఇస్లామాబాద్,జూలై 3(ప్రజాజ్యోతి): పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు.. లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 40 మంది ప్రయాణికులు మరణించారు. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రంలో షేరానీ జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న షేరానీ జిల్లా ఉన్నతాధికారులు, వైద్యులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స కోసం ఝోబ్‌లోని

మిగతా 12లో..

## అమాంతంగా పెరిగిన బంగారం ధర

తగ్గినట్లే తగ్గి భారీగా పెరుగుదల నమోదు

మళ్లీ లక్షా 50 వేలు దాటిన తులం బంగారం ధర



న్యూఢిల్లీ,జూలై3(ప్రజాజ్యోతి): బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. తగ్గినట్లే తగ్గిన పసిడి ధర అమాంతం పెరిగిపోయింది. అంతర్జాతీయ ధరలను అనుసరించి మళ్లీ రూ.1.50 లక్షల స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర ఒక్కరోజులోనే రూ.3300 మేర పెరిగింది. అటు వెండి సైతం కిలో రూ.5వేలు పెరిగి రూ.2.45 లక్షలకు చేరుకుంది. దేశ రాజధాని దిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర గురువారం రూ.1,47,500గా ఉండగా.. రూ.1,50,800కి చేరింది. వెండి రూ.2.40 లక్షల

మిగతా 12లో..

## వెంటవెంటనే రైతుభరోసా నిధుల విడుదల

నాలుగు రోజుల్లో రూ.6,590.37 కోట్ల జమ

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): రైతు భరోసా పథకం అమలులో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. కేవలం నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.6,590.37 కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నేడు నాలుగో విడతలో

మిగతా 12లో..

# సంపాదకీయం

## పార్లమెంట్ సమావేశాలపై కసరత్తు !

ఈ నెలాఖరులో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లోనే మరోమారు మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను పెట్టే యోచనలో కేంద్రం ఉంది. అయితే గత సమావేశాల్లో ఈ రెండు బిల్లులు వీగిపోయాయి. అయినా కేంద్రం తన పట్టును విడవకుండా ముందుకు సాగాలన్న యోచన లో ఉంది. ఈ బిల్లులు పాస్ కావాలంటే మూడోవంతు మెజార్టీ అవసరం. అందుకుత తగ్గ కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. ఇదే సందర్భంలో అన్ని పార్టీలతో చర్చించే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాలన్న ఆనవాయితీని బిజెపి ఎప్పుడో విడనాడింది. గతంలో సమస్యలు లేదా బిల్లులకు సంబంధించి ముందస్తు అఖిపలక్ష సమావేశాలు జరిగేవి. కానీ అలాంటి ఆనవాయితీని బిజెపి పాటించడం లేదు. దాదాపు 12 ఏళ్లుగా ఏకాభిప్రాయ సాధనలో మోడీ ఏనాడూ ప్రయత్నం చేయలేదు. ఇకపోతే ఏం జరుగుతుందో కూడా ప్రతిపక్షాల ఊహకు కూడా అందడం లేదు. ఈ క్రమంలో రేపటి బిల్లులను ఎప్పుడు, ఎలా ప్రవేశ పెడతారన్నది కేవలం మోడీ, అమిత్ షాలకు మాత్రమే తెలిసి ఉంటుంది. కేంద్రమంత్రులు, బిజెపి నేతలకు కూడా వీటిపై సమాచారం ఉండకపోవచ్చు. ఇలా గోప్యత పాటించడం వల్ల వచ్చే లాభం ఏమిటన్నది కూడా వారికే తెలుసు. ఇకపోతే పార్లమెంట్ సమావేశాలు ఈ నెల 20 నుంచి ప్రారంభం కావచ్చని చూచాయగా తెలుస్తోంది. ఇదే సమయంలో సమావేశాలకు ముందుగానే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని సమాచారం వస్తోంది. దీంతో ఎవరు ఉంటారు, ఎవరు పోతారన్న లెక్కల్లో ఎంపిలు ఉన్నారు. ఇది కూడా మోడీ, అమిత్ షాల కనుసన్నల్లోనే జరుగుతుందనడంలో సందేహం లేదు. అందుకే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంటే దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందుగానే ఈ మార్పులు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని కీలక మంత్రిత్వ శాఖల్లో కొత్త నాయకులకు చోటు కల్పించడమే లక్ష్యంగా ప్రధాని మోడీ వ్యూహరచన చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వరుసగా ప్రధాని మోడీ, అమిత్ షాలు వేర్వేరుగా రాష్ట్రపతిని కలవడం ఈ వార్తలకు బలం చేకూరింది. బీజేపీ సంస్థాగత బృందంలో కూడా నితిన్ నబిన్ నేతృత్వంలో సమూల మార్పులు చేసేందుకు పార్టీ అగ్ర నాయకత్వం జాబితాను ఖరారు చేసింది. ప్రభుత్వంతో పాటు పార్టీలో కూడా సమర్థులైన వారికి బాధ్యతలు అప్పగించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ పనితీరును మరింత వేగవంతం చేసేందుకు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు ఉండబోతున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విద్యాశాఖ బాధ్యతలు అప్పగించి, ఆ స్థానంలో శక్తికాంత దాస్‌ను తీసుకురావచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అనురాగ్ ఠాకూర్ తిరిగి మంత్రివర్గంలోకి వచ్చే అవకాశం బలంగా ఉంది. పరీక్షల లీకేజీలు, ఆర్థిక సవాళ్ల నేపథ్యంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరమని ప్రధాని భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి ధర్మేందర ప్రధాన్‌ను తప్పించే అవకాశాలు కూడా లేకపోలేదు. మరోవైపు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రా వంటి మంత్రులు పార్టీ సంస్థాగత బాధ్యతల్లోకి వెళ్లగా, జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టు స్థానాల్లో కొత్త ముఖాలను కేబినెట్లోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్ రాష్ట్రాల నుంచి మరికొందరు సమర్థ నేతలను మంత్రివర్గం లోకి తీసుకునే అవకాశం ఉంది. బెంగాల్‌లో మెరుగైన ఫలితాలు సాధించిన నేపథ్యంలో అక్కడి ఎంపీలకు ప్రాధాన్యత దక్కవచ్చు. శివసేన రెబెల్ వర్గం నుంచి ఒకరిద్దరికి, ముఖ్యంగా శ్రీకాంత్ షిండేకు అవకాశం లభించవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆప్ రెబెల్ ఎంపీలు రాఘవ్ చద్దా లేదా అశోక్ మిట్టల్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. రానున్న రోజుల్లో జరగనున్న కీలక రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఈ మార్పులు దేశ రాజకీయాలపై ప్రభావం చూపనున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ త్వరలో కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉండడంతో ఉభయ తెలుగురాష్ట్రాల్లోనూ మార్పులు ఉండవచ్చు.ముఖ్యంగా తెలంగాణలో ఉన్న ఇద్దరిలో మార్పు ఉంటుందా అన్న చర్చకూడా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌కు మరో కేంద్రమంత్రి పదవి దక్కనుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే టిడిపి నుంచి ఇద్దరు, బిజెపి నుంచి ఒక్కరు కేబినేట్‌లో ఉన్నారు. ఇప్పటికే ఏపీ నుండి ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, మరో అదనపు పదవిని టీడీపీకి కేటాయించే యోచనలో బీజేపీ ఉన్నట్లు సమాచారం. ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి బలంగా ఉండటంతో, కేంద్రంలో మరిన్ని అవకాశాలు దక్కేలా చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. ఒకవేళ మూడో పదవి వస్తే, అది టీడీపీ ఖాతాలోకే వెళ్తుందా లేక జనసేనకు వెళుతుందా, లేక బిజెపికే వెళుతుండా అన్నది చూడాలి. పరిణామం రాష్ట్ర అభివృద్ధికి, కేంద్రంతో సత్సంబంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పార్టీ నేతలు ఆశిస్తున్నారు. మరోవైపు, సామాజిక సమీకరణాలను బట్టి నిర్ణయం తీసుకుంటే పరిస్థితి మారవచ్చు. మహిళా కోటాలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరును కూడా అధిష్టానం పరిశీలించే అవకాశం ఉంది. కొత్త వారికి అవకాశం ఇస్తారా లేదా అనుభవజ్ఞుల వైపు మొగ్గు చూపుతారా అనేది వేచి చూడాలి. బిజెపికే ఇస్తే మహిళా ఎంపి పురంధేశ్వరికి ఛాన్స్ దక్కవచ్చని అనుకుంటున్నారు. ఒకవేళ ప్రాంతీయ సమతుల్యత పాటిస్తే, ఉత్తరాంధ్ర లేదా రాయలసీమ ప్రాంతాలకు ప్రాధాన్యత పెరిగే ఛాన్స్ ఉంది. మంత్రి పదవి దక్కితే ఏపీకి కేంద్ర నిధులు, ప్రాజెక్టుల విషయంలో మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని పార్టీ భావిస్తోంది. మొత్తంగా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలు, మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లుల వ్యయహారంతో పాటు మంత్రివర్గ విస్తరణ అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. రానున్న రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది. బిజెపి వ్యూహం ఎలా ఉందన్నది కూడా తెలియనుంది.

# వేలకోట్ల బకాయిలు

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికైనా ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో, బయటా అబద్ధపు ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరించిన ఆయన, దమ్ముంటే తమతో నేరుగా బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు సవాల్



విసిరారు.బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులపై కేసీఆర్ స్పందించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో మొత్తం అప్పు రూ.8.21 లక్షల కోట్లు అని.. మొత్తం అప్పుల్లో గత ప్రభుత్వ బకాయిలు ఉన్నాయని తెలిపారు. అప్పులు అన్నీ వాస్తవాలు కాదా.. వీటిని ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులను తక్కువ చేసి చూపేందుకే కేటీఆర్, హరీశ్ ప్రయత్నిస్తున్నారని ఉపముఖ్యమంత్రి మండిపడ్డారు. మంత్రిగా పనిచేశానని మర్చిపోయి మరీ హరీశ్ మాట్లాడుతున్నారని.. అనేక అంశాలపై అబద్దాలు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలన్నారు. బీఆర్ఎస్ నేతల అబద్దాలు ప్రజల్లోకి వెళ్లకూడదన్నారు. సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాల పునాదులపై పదేళ్లు పరిపాలించారని.. బీఆర్ఎస్ చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విరుచుకుపడ్డారు. అప్పుల భారం రాష్ట్రంపై వేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు అనేక విషయాలపై అబద్దాలు చెబుతున్నారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావాలి. బీఆర్ఎస్ నేతలు చెప్పే అవాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకూడదు. సోషల్ మీడియా వ్యవస్థల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. అబద్దాల పునాదులపై పదేళ్లపాటు పరిపాలన చేశారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే ప్రభుత్వంపై పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ పార్టీ హయాంలో చేసిన అప్పులతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నాం. 2014 నుంచి 2023 వరకు అప్పులు చేసి రాష్ట్రంపై పెనుభారం వేసింది నిజం కాదా? వివిధ మార్గాల ద్వారా మీరు చేసిన అప్పు రూ.8.21లక్షల కోట్లు. బుకాయింపులు, అసత్యాలతో ఎన్నాళ్లు మోసం చేస్తారు?అప్పుల అంశంపై నిత్యం మాట్లాడితే రాష్ట్రం పరువు పోతుందని తగ్గాం. మేం వచ్చాక రూ.2.08లక్షల కోట్లు చెల్లించాం. 10 శాతం వడ్డీకి కూడా మీరు అప్పులు తెచ్చారు. కట్టాల్సిన వడ్డీని రూ.34 వేల కోట్ల నుంచి రూ.11వేల కోట్లకు తగ్గించాం. బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. సింగరేణిపై ప్రతిరోజూ అబద్దాలు చెబుతున్నారు' అని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రండి అప్పల సంగతి తేలుస్తా

మొదటిపేజీ తరువాయి..

ఉన్నాను. ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్‌లాగా కేటీఆర్, హరీశ్ వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర అప్పు రూ.3,17,015 కోట్ల అని ఒకసారి, రూ.3,85,045 కోట్లు అని మరోసారి అసెంబ్లీలో కేటీఆర్ అన్నారు. రాష్ట్ర అప్పు రూ.4, 26,499 కోట్లు అని ఒకసారి.. రూ.4,17, 496 కోట్లు అని మరోసారి హరీశ్ అసెంబ్లీలో అన్నారు. కేసీఆర్ దిగిపోయే సరికి రూ.8,21, 651 కోట్ల అప్పు ఉంది. నేను చెప్తున్న లెక్కలు తప్పు అయితే మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తాజాగా సవాల్ చేశారు. కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులను కేటీఆర్, హరీశ్ ఎందుకు చెప్పడం లేదు. మిషన్ భగీరథ కోసం తెచ్చిన అప్పులు ప్రజలు కడతారా?' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అబద్దాలు చెప్పే వాడిని కాదని మంత్రి తెలిపారు. ఆత్మ గౌరవం కోసం ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేశానని గుర్తుచేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకునే వాడినని తెలిపారు. రాజకీయాల నుంచి వ్యాపారంలోకి రాలేదని.. వ్యాపారం చేసి రాజకీయాల్లోకి వచ్చినట్లు జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.
తెలంగాణ అప్పులపై సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చకు సిద్ధమని ప్రకటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు సాయంత్రం ప్రెస్‌క్లబ్‌కు వచ్చారు. శుక్రవారం ఉదయం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు ఆయన సవాల్ విసిరారు. సాయంత్రం 5 గంటలకు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు వస్తానని చెప్పారు. ఈ మేరకు మంత్రి జూపల్లి శుక్రవారం సాయంత్రం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు



చేరుకున్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. సవాల్‌పై కట్టుబడి ఉన్నందునే ప్రెస్‌క్లబ్‌కు వచ్చానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కోసం ఎదురుచూస్తున్నానని తెలిపారు. తాను వెనుకడుగు వేసి పారిపోయే వ్యక్తిని కానన్నారు.. 'కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు 4 పేజీల చొప్పున లేఖలు రాశా. ముగ్గురికీ వాట్సాప్‌లోనూ ఆధారాలతో లేఖలు పంపించా. రూ.4.17 లక్షల కోట్ల అప్పు అంటూ హరీశ్ రిటర్న్ లేఖ పంపారు. రూ.8.21 లక్షల కోట్ల అప్పు అని లేఖలో చెప్పా. పారిపోవడం మా ఇంటావంటా లేదు. ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. లేఖలో తాను ప్రస్తావించినవి అబద్దాలని నిరూపించ గలరా అని మంత్రి ప్రశ్నించారు. తాను చెప్పినవి అబద్దాలైతే రాజీనామాకు సిద్ధం అంటూ పునరుద్ఘాటించారు. హరీశ్‌రావు సొల్లు పురాణం చెబుతున్నారు. నా ప్రశ్నలకు సమాధానం దాటవేస్తున్నారు. నేను అడిగింది ఏంటి? హరీశ్ చెప్పిందేంటి అని నిలదీసారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ కోసం 3 కుర్చీలు వేశాం. హరీశ్‌రావు రాసిన లేఖలో ఏమీ లేదు. ఇప్పటికైనా విలువలతో బతకండి' అని అన్నారు. కాగా, చర్చకు రావాలని పిలిచి పోలీసులతో అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## విదేశీ పేరున్నంత మాత్రాన హిందువు కాదంటే ఎలా

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు అభిప్రాయపడింది. ఈ మేరకు తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ, అమెరికా పౌరురాలు లారా ఫ్రాన్సెస్ అయ్యంగార్‌ను హిందూ భక్తురాలిగానే పరిగణించాలని ఆదేశించింది. లారా ఫ్రాన్సెస్‌ను 'అమెరికన్ క్రైస్తవ మహిళ'గా పేర్కొంటూ తమిళనాడు దేవాదాయ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విదేశీయులు అనగానే క్రైస్తవులని అంచనా వేయడం తప్పు అని తెలిపింది. మనఃస్ఫూర్తిగా మతాన్ని ఆచరిస్తూ, హిందూ జీవన విధానాన్ని పాటిస్తే వారు హిందువులే అవుతారని స్పష్టం చేసింది. ఈ మేరకు తంజావూరు ఆలయంలో హిందూ మహిళలకు ఉండే అన్ని పూజా, దర్శన హక్కులు అమెరికన్ మహిళకు కూడా వర్తిస్తాయని తేల్చి చెప్పింది. ఆగమ శాస్త్రాలు, ఆలయ నిబంధనలకు లోబడి విదేశీ హిందూ భక్తురాలికి సమాన హక్కులు కల్పించాలని మద్రాస్ హైకోర్టు హుకుం జారీ చేసింది.

## తెలంగాణ ఉద్యమకారులతో విస్తృత సంప్రదింపులు

మొదటిపేజీ తరువాయి..

ఈ నెల 6వ తేదీ నుంచి ఉద్యమకారులతో విస్తృత స్థాయి సంప్రదింపుల కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. 6న జరిగే తొలి సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి జేఏసీ నాయకులతో కమిటీ సమావేశం కానుంది. ఈ సమావేశానికి ఆనాడు ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థి నాయకుడిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం. మీరు పాల్గొని, ఉద్యమకారుల సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన విధానాలపై మీ సూచనలను ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నట్లు కె. కేశవరావు,పొన్నం ప్రభాకర్, ఎమ్. కోదండరామ్,అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డిలు ఒక ప్రకటనలో కోరారు. సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారకంలో ఉదయం 10 గంటలకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

## విజన్ లేని నేత రేవంత్ రెడ్డి

దారుణ పరిస్థితుల్లో తెలంగాణ : గండ్ర

జయశంకర్ భూపాలపల్లి,జూలై 3(ప్రజాజ్యోతి): రాష్ట్రం ఓ విజన్ లేని నాయకుడి చేతిలో అల్లాడిపోతుందని, సీఎం రేవంత్ రెడ్డి అసత్యపు ప్రచారాలతో పబ్బం గడుపుతున్నాడన్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గండ్ర మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జిల్లా ప్రధాన దవాఖాన పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. పోస్టుమార్టం కోసం వచ్చిన శవాల మాంసాలను కుక్కలు పీక్కుతినే దీనస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మర్చిపోయి ప్రతిపక్షాలను తిట్టడమే లక్ష్యంగా పని చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తే విజన్ లేని రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు ఇబ్బందిపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# పచ్చి అబద్ధాలు



మొదటిపేజీ తరువాయి..

రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు నాకు లేఖ రాశాడు. కానీ రేవంత్ రెడ్డి నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.3,45,294 కోట్లు అని చెప్పాడు. నాలుగు నెల కిందనే నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి అంత చెప్పాడు అంటే ఈ నాలుగు నెలలది కూడా




కలిపితే రూ. 4 లక్షల కోట్లు దాటుతుందన్నారు. జూపల్లి ఒక మాట చెబుతున్నాడు, రేవంత్ రెడ్డి ఇంకో మాట చెబుతున్నాడు. ఇప్పుడు రాజీనామా ఎవరు చేయాలి? అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించాడు. పూటకో సవాల్.. రోజుకో అడ్రస్‌లా మంత్రి జూపల్లి కృష్ణారావు తీరు ఉందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి జూపల్లి సవాళ్లు నిన్నే చూశాం.. ఏమైందో అందరికీ తెలుసు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పింది ఆయనే. వెంటనే మాట మార్చి గన్‌పార్క్‌కు వెళ్లారు. గన్‌పార్క్‌కు వెళ్లకుండా పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. చర్చకు కేసీఆర్ రావాలని ఇప్పుడు అంటున్నారు. జూపల్లి వాట్సప్‌లో లేఖ పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాళ్లు చేసిన అప్పులు లేఖలో రాశారు.
తాము వచ్చాక రూ.1.77లక్షల కోట్లు అప్పు చేశామని జూపల్లే చెప్పారు. ఆర్బీఐ వద్ద తెచ్చిన ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మొత్తం చెబుతా. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.1.86లక్షల కోట్లు. ఆర్బీఐ తెచ్చిన అప్పులోనే తేడాలు చెప్పారు. ఏం చేయాలో అర్థంకాక డ్యామేజ్ కంట్రోల్ చేసుకుంటున్నారు' అని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు... ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో చేసిన ప్రసంగాల వీడియోలు, ఆర్బీఐ గణాంకాలు సహా పలు ఆధారాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు వెల్లడించారు. హరీశ్‌రావు లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తీసుకున్న రుణాలు, ప్రభుత్వ హామీతో తీసుకున్న రుణాలు కలిపి మొత్తం రూ.4.17 లక్షల కోట్లేనని అసెంబ్లీలో వివరించినట్లు తెలిపారు. ఆ లెక్కలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని అప్పుడే ప్రకటించానని గుర్తు చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి 2026 జూన్ వరకు రూ.1,77,058 కోట్ల అప్పు చేసినట్లు మంత్రి జూపల్లి తన లేఖలో పేర్కొన్నారని తెలిపారు. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం 2026 జూన్ 30 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.1,86,067 కోట్లుగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. మరోవైపు, 2026 మార్చి 18న అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రభుత్వం చేసిన ఎఫ్ఆర్‌బీఎం, ఇతర అన్ని రకాల రుణాలు కలిపి రూ.3,47,294 కోట్లుగా ప్రకటించారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ తమ లెక్కలను మార్చడం లేదని, కాంగ్రెస్ మాత్రం సందర్భానుసారంగా అప్పుల అంకెలను మారుస్తోందని విమర్శించారు. తమ అంచనాల ప్రకారం వివిధ మార్గాల ద్వారా ప్రస్తుత ప్రభుత్వం సుమారు రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. ఈ అంశానికి సంబంధించిన అసెంబ్లీ వీడియోలు, ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు, ఆర్బీఐ అధికారిక గణాంకాలను మంత్రి జూపల్లి వాట్సాప్‌కు పంపినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరిన హరీశ్‌రావు, ఇకనైనా అప్పుల అంశంలో తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

## ఉస్మానియా వైద్యుల అరుదైన చికిత్స

### అవయవ మార్పిడిలో రికార్డు సృష్టి
### వైద్యులను సన్మానించిన మంత్రి దామోదర

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): నగరంలోని ఉస్మానియా ఆస్పత్రిలో 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో వైద్యులను వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. దేశ వైద్య చరిత్రలోనే అత్యంత అరుదైన ఘనతను ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి సొంతం చేసుకుంది. అవయవదానం అనేది మహాదానం, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.' అని అన్నారు. ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రిలో తొలిసారిగా 5 అవయవాల మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు అత్యంత విజయవంతంగా పూర్తి చేశారు. సుమారు 36 గంటల పాటు ఎంతో క్లిష్టంగా సాగిన ఈ శస్త్రచికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్య బృందాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల ప్రతిభను, వారి అంకితభావాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అవయవదానం అనేది మహాదానమని, ఈ సందేశాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం గట్టి సంకల్పంతో పనిచేస్తోందని మంత్రి దామోదర స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే వైద్య రంగ బలోపేతానికి పెద్దపీట వేస్తూ గత రెండున్నరేళ్ల కాలంలోనే 15 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. అంతేకాకుండా, తాజాగా మరో 6,238 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలను నిరంతరం విస్తరిస్తున్నామని, ఉస్మానియా వైద్యుల ఘనతతో తెలంగాణ వైద్య రంగానికి జాతీయ స్థాయిలో గొప్ప గుర్తింపు లభించిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు.



## స్వాధీనం చేసుకున్న విమానం వేలం

దేశంలో తొలిసారిగా ఇడి సంచలన నిర్ణయం

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): దేశంలోనే తొలిసారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ స్వాధీనం చేసుకున్న ఓ విమానాన్ని ఈ-వేలం ద్వారా విక్రయించింది. హైదరాబాద్ జోనల్ ఈడీ స్వాధీనం చేసుకున్న హాకర్ 800 విమానాన్ని విక్రయించేందుకు ఈ నెల 1న ఎంఎస్‌టీసీ ద్వారా ఆక్షన్ నిర్వహించగా.. రూ.3 కోట్లకు అమ్ముడుపోవడం విశేషం. హాకర్ 800 విమానం అనేది అంతకుముందు ఫాల్కన్ పోంజీ కేసు ప్రధాన నిందితుడు అమర్‌దీప్ కుమార్‌కు చెందినది. అయితే అమర్‌దీప్ నకిలీ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో రూ.792 కోట్ల మోసానికి పాల్పడినట్టు ఈడీ తేల్చింది. దర్యాప్తులో భాగంగా ఈ విమానాన్ని గత మార్చి 7న ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత.. చట్టపరమైన ప్రక్రియ ద్వారా, పీఎంఎల్ఏ అడ్జుడికేటింగ్ అథారిటీ అనుమతితో దీనిని ఈ-వేలంలో రూ.3 కోట్లకు విక్రయించారు. ఈ సొమ్మును బాధిత పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించనున్నారు. కాగా.. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ అవ్వగా, దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ తెలిపింది. అయితే.. ఈడీ స్వాధీనం చేసుకున్న విమానాన్ని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో విక్రయించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఆస్తుల విక్రయ ప్రక్రియలో పారదర్శకత, పోటీ వాతావరణం కల్పించడం సహా ప్రభుత్వ ఆదాయాన్ని మరింత పెంచే దిశగా ఈ విధానం ఉపయుక్తమవుతుందని అధికారులు భావిస్తున్నారు.




**LAND DOCUMENTS MISSING**

నా పేరు ఎ.రవీందర్, తండ్రి:భూపాల్, నివాసము: నస్పూర్, జిల్లా: మంచిర్యాల, తెలంగాణ. నేను శ్రీరాంపూర్ నుండి హైదరాబాద్ బస్సులో తేది: 01.07.2026 నాడు ప్రయాణించుచుండగా నా బ్యాగ్ పోయింది అందులో నా భూమికి సంబంధించి ఓరిగినల్ రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నవి. ఈ యొక్క డ్యాకుమెంట్ ఎవరికైన దొరికినట్లైయితే, దయచేసి నా ఫోన్ కు సమాచారం ఇవ్వగలరు.
ఎవరైన దుర్వినియోగం చేస్తే దానికి నేను బాధ్యుడిని కాను.
సర్వే.నం. 72/ఈ, 72/అ, డాక్యుమెంట్ నం. 709/2000 ప్లాట్ నం. 493, నతుప్రాన్‌పేట్, మం॥ చౌటుప్పల్ జిల్లా: యాదాద్రి భువనగిరి కి సంబంధించిన డాక్యుమెంట్

ఇట్లు
ఎ. రవీందర్
సెల్: 9010781312 నస్పూర్, జిల్లా: మంచిర్యాల.

## వానకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి అవసరం : ఎంపీడీవో రామకృష్ణ



**సోన్, జూలై 03 (ప్రజా జ్యోతి) :** వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సోన్ మండల ఎంపీడీవో కె.రామకృష్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని కద్తాల్ గ్రామంలో ఆయన పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజీలు, రహదారులు, తాగునీటి వనరులను పరిశీలించి పరిశుభ్రతకు సంబంధించిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఇండ్లు నిర్మాణం త్వరగా పూర్తి చేయించాలని అన్నారు. నూతనంగా భాధ్యతలు చేపట్టి మొదటిసారి గ్రామానికి వచ్చిన ఎంపీడీవోను గ్రామ సర్పంచ్ గుర్రం రాము శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమయా తస్కిన్ పాల్గొన్నారు.

## శ్రీ బావి పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల, 3, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ బావి పోచమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో భక్తిపూర్వకంగా మొక్కులు చెల్లించిన సురేఖ ప్రేమ్ సాగర్ రావు, తల్లి ఆశీస్సులతో రైతులు, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతూ ప్రజల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ప్రార్థించారు. దేవాలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తన వంతు సహకారంగా రూ.1 లక్షల విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆమె చేసిన ఈ సహాయానికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ శేర్ లక్ష్మీ--పవన్, కమిటీ సభ్యులు సురేఖమ్మను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను రాజకీయ వేదికగా మార్చొద్దు

- కార్మికుల చెమటను రాజకీయ లాభాలకు వాడుకోవద్దు
- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్
- సంస్థ ప్రతిష్టను పరిరక్షించడం, సంస్థ భవిష్యత్తును సురక్షితంగా ఉంచడమే ఏఐటీయూసీ లక్ష్యం



**మంచిర్యాల, 3, జూలై (ప్రజాజ్యోతి) :** సింగరేణిని రాజకీయ వేదికగా మార్చవద్దని, కార్మికుల చెమటను రాజకీయ లాభాలకు వాడుకోవద్దని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి, గణాంకాల అంశంపై మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడాలనుకుంటే దానికి సరైన వేదిక తెలంగాణ శాసనసభేనని, అక్కడ ప్రభుత్వం సమాధానం చెబుతుందని, అవసరమైతే సింగరేణి యాజమాన్యం కూడా అధికారికంగా వివరణ ఇవ్వగలదని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. గనులపైకి వచ్చి పదేపదే మీడియా సమావేశాలు నిర్వహిస్తూ సింగరేణి సంస్థను రాజకీయ వివాదాల్లోకి లాగడం వల్ల సంస్థ ప్రతిష్ట, పరపతి దెబ్బతింటుందని ఆయన శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 7.5 మిలియన్ టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి చూపించారని, అప్పట్లో ప్రస్తుతం అదే పార్టీలో ఉన్న ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ బహిరంగంగా విమర్శించిన విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. అప్పుడు మౌనం వహించిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఎవరిదైనా తప్పు జరిగితే ప్రశ్నించడం తమ బాధ్యతేనని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తి గణాంకాలపై అనుమానాలు ఇవాళ కొత్తగా వచ్చినవి కాదని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కూడా ఇదే తరహా ఆరోపణలు వచ్చాయని తెలిపారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాజకీయ అవసరాలకు అనుగుణంగా సింగరేణిని వేదికగా ఉపయోగించుకోవడం జరుగుతోందని, అయితే ఏఐటీయూసీ మాత్రం మొదటి నుంచీ ఒకే విధానాన్ని అనుసరిస్తోందని చెప్పారు. సింగరేణి ప్రతిష్టకు భంగం కలిగించే రాజకీయాలను ఎవరు చేసినా తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. తమ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఎప్పుడూ గౌరవప్రదంగానే సంబోధించామని, కానీ ఆయన పేరును ఏకవచనంతో పదేపదే ప్రస్తావించడం హుందాతనానికి తగదని అన్నారు. రాజకీయ విభేదాలు, విమర్శలు ఉండవచ్చని, కానీ వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే భాష ప్రజాస్వామ్య సంస్కృతికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలని జరుగుతున్న నిరాహార దీక్షల సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు కూనంనేని సాంబశివరావు ఇచ్చిన సమాధానాన్ని కావాలనే వక్రీకరించడం దురుద్దేశపూరిత చర్యగా పేర్కొన్నారు. ఆయన ఎక్కడా "బొగ్గు దొంగతనం జరగలేదు" అని చెప్పలేదని, టార్గెట్ రాకపోయినా వచ్చినట్లు తప్పుడు లెక్కలు చూపించడం కూడా తప్పేనని పేర్కొన్నారని తెలిపారు. బొగ్గు దొంగతనం జరిగిందని ప్రచారం చేయడం వల్ల కష్టపడి పనిచేస్తున్న కార్మికులు అయోమయానికి గురవుతారని మాత్రమే ఆయన వ్యాఖ్యానించారని వివరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సంస్థ పేరును రాజకీయ ప్రచారానికి ఆయుధంగా మార్చే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 70 వేల మంది శాశ్వత, కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తు, వారి కుటుంబాల జీవనోపాధి కంటే ఎన్నికలకే ప్రాధాన్యం ఇవ్వడం దురదృష్టకరమని అన్నారు. గనులపై వందలాది మంది వెళ్లి బొగ్గు చూపెట్టాలని అధికారులపై ఒత్తిడి తీసుకురావడం వల్ల కార్మికులు అభద్రతకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సింగరేణిని రాజకీయ రణరంగంగా మార్చే ప్రతి ప్రయత్నాన్ని కార్మికలోకం తిప్పికొడుతుందని హెచ్చరించారు. ఇప్పటికే సింగరేణిలో అధిక రాజకీయ జోక్యం, అవినీతి వల్ల సంస్థ తీవ్రంగా నష్టపోయిందని, భవిష్యత్తుపై ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు . కార్మికుల ఐక్యతను దెబ్బతీసే, సింగరేణి ప్రయోజనాలకు భంగం కలిగించే రాజకీయ జోక్యాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు. సింగరేణిని రాజకీయాలకు అతీతంగా ఉంచడం, కార్మికుల హక్కులను కాపాడడం, సంస్థ ప్రతిష్టను పరిరక్షించడం, సంస్థ భవిష్యత్తును సురక్షితంగా ఉంచడమే ఏఐటీయూసీ లక్ష్యమని, ఈ విషయంలో కార్మికులు ఐక్యంగా ఉండాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం!

- లారీ బ్రేకులు ఫెయిల్.. ఆటో, టిప్పర్‌లను ఢీకొట్టిన వైనం
- వెనుకే వచ్చిన ఆర్టీసీ బస్సు.. సురక్షితంగా 30 మంది ప్రయాణికులు







**నేరడిగొండ, జులై 03 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారి బ్రిడ్జిపై నిర్మల్ వెళ్లే మార్గంలో శుక్రవారం భారీ ప్రమాదం తృటిలో తప్పింది. ఆదిలాబాద్ వైపు నుండి నిర్మల్ వైపు అతివేగంగా వెళుతున్న ఓ లారీ బ్రేకులు ఫెయిల్ కావడంతో వరుసగా వాహనాలను ఢీకొంటూ బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో తృటిలో భారీ ప్రాణ నష్టం తప్పడంతో స్థానికులు, ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

**వరుస వాహనాలపైకి దూసుకెళ్లిన లారీ :**

స్థానికుల కథనం ప్రకారం.. జాతీయ రహదారి 44పై లారీ (నంబర్: పి బి 13 బి బి 9179) అతివేగంగా వస్తుండగా ఒక్కసారిగా బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయడానికి తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో నియంత్రణ కోల్పోయిన లారీ.. మొదటగా నేరడిగొండకు చెందిన కోడిగుడ్ల ఆటో (నంబర్: టీఎస్ 01 యూ 7054)ను బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి ఆటో రోడ్డుపైనే పల్టీ కొట్టింది. ఆ వెంటనే సదరు లారీ కంకర లోడుతో వెళుతున్న మరో టిప్పర్‌ను ఢీకొని, బ్రిడ్జి రక్షణ గోడను గుద్దుకుని ఆగిపోయింది. అదే సమయంలో వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సు కూడా స్వల్పంగా ఢీకొనడంతో బస్సులోని దాదాపు 30 మంది ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదం కారణంగా హైవేపై దాదాపు 30 నిమిషాల పాటు వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న మండల పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, ట్రాఫిక్‌ను దారి మళ్లించి క్లియర్ చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణం: ప్రజల మండిపాటు జాతీయ రహదారిపై ప్రస్తుతం జరుగుతున్న మరమ్మత్తు పనుల్లో కాంట్రాక్టర్ కనీస నియమాలు పాటించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్డుపై సరైన రక్షణ చర్యలు, హెచ్చరికల బోర్డులు లేకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**"ఇక్కడ ప్రమాదాలు పొంచి ఉన్నాయి..** తగిన జాగ్రత్తలు తీసుకోండి" అని ఇప్పటికే పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ, కాంట్రాక్టర్ ఏమాత్రం పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాకే అధికారులు, కాంట్రాక్టర్ స్పందిస్తారా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే హైవేపై వాహనదారుల భద్రతను గాలికొదిలేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తాళ్లపేట్ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

మాతా-శిశు సంరక్షణ, వ్యాక్సినేషన్, వర్షాకాల వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి





**మంచిర్యాల, 3, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ శుక్రవారం తాళ్లపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్యులు, వైద్య సిబ్బందికి పలు ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ స్నేహితతో పాటు వైద్య సిబ్బందితో సమావేశమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలపై సమీక్షను నిర్వహించారు. ముఖ్యంగా మాతా-శిశు సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గర్భిణులను వందశాతం నమోదు చేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆశా ఆరోగ్య కార్యకర్తలు ప్రసవాల కోసం గర్భిణులను మంచిర్యాల లేదా లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు మళ్లించినట్లు గుర్తిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే జాతీయ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పిల్లల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని, అన్ని రకాల వ్యాక్సిన్లను సరైన సమయంలో సరైన మోతాదులో పిల్లలకు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు నిండిన బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి కీటక జనిత వ్యాధులు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శుల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, డ్రైడే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మండల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండల స్థాయి బృందాల ద్వారా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని ఉపకేంద్రాల పరిధిలో ఆశా ఆరోగ్య కార్యకర్తల వద్ద డెంగ్యూ, మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నీటి ద్వారా వ్యాపించే టైఫాయిడ్, జాండిస్, విషజ్వరాలు, డయేరియా వంటి వ్యాధులతో పాటు దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు స్పందించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో అసంక్రమణ వ్యాధులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, 30 సంవత్సరాల పైబడిన వారికి వందశాతం ఆరోగ్య పరీక్షలు పూర్తి చేయాలని సూచించారు. డయాబెటిస్, బీపీ రోగులకు సరైన సమయంలో మందులు అందించాలని, ప్రతి రోగి వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను ఈ-ఔషధి పోర్టల్‌లో నమోదు చేయాలని, మందులను రోగులకు పంపిణీ చేసిన తర్వాత వాటి వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. ఎక్స్‌పైరీ మందులపై రోజువారీ పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ప్రతిరోజూ నిర్వహిస్తున్న పరీక్షల వివరాలను పర్యవేక్షిస్తూ ఫలితాలను సకాలంలో రోగులకు అందించాలని సూచించారు. అలాగే వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ సమన్వయంతో సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్నేహిత, నర్సింగ్ అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, జూనియర్ అసిస్టెంట్ వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి





- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు
- 2026 ఆగస్టు 2న ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభలు
- సీపీఐ కార్యాలయంలో పోస్టర్ విడుదల

**మంచిర్యాల, 3, జూలై (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వర్గ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని ఏఐటీయూసీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు. మంచిర్యాలలోని సీపీఐ కార్యాలయంలో 2026 ఆగస్టు 2న జరగనున్న ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభల పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2026 ఆగస్టు 2న మంచిర్యాల సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం కొత్తగా అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్‌ల కారణంగా కార్మికులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో పాత కార్మిక చట్టాల ద్వారా కార్మికులకు నష్టం జరిగినప్పుడు కార్మిక శాఖ అధికారులు యాజమాన్యాలతో చర్చించి బాధిత కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉండేవారని తెలిపారు. అయితే కొత్త లేబర్ కోడ్‌ల వల్ల ఆ అధికారాలు తొలగిపోయి, కార్మిక శాఖ అధికారులు కేవలం యాజమాన్యాలు, కార్మికుల మధ్య అనుసంధానకర్తలుగా మాత్రమే మిగిలిపోయారని అన్నారు. కొత్త కార్మిక చట్టాల ప్రభావం ఇప్పటికే కనిపిస్తోందని, ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా యాజమాన్యాలకు అనుకూలంగా పది నుంచి పన్నెండు గంటల పని విధానం అమలులోకి వస్తోందని అన్నారు. ఇది కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, కార్మికుడికి ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి, ఎనిమిది గంటల నిద్ర అవసరమనే సూత్రాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎండి అక్బర్ అలీ, కలిందర్ అలీ ఖాన్, మిట్టపల్లి పౌలు, దాగం మల్లేష్, లింగం రవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి మధు, హమాలీ యూనియన్ అధ్యక్షుడు పానుగంటి సత్యనారాయణ, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**జన్నారం, జూలై 3 (ప్రజాజ్యోతి) :** పూర్ణచంద్రరావు(పీ.సీ.ఆర్) ఫౌండే షన్ ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని పొనకల్ గ్రామ పరిధిలో ఉన్న చెరుకు గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు,అంగన్వాడీ విద్యార్తులకు శుక్రవారం రోజున ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులకు పీ.సీ.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగ్‌లు పంపిణీ చేశామని,మున్ముందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రాజ్ కుమార్,ఫౌండేషన్ సభ్యులు చింతల సతీష్,ఉపాధ్యాయులు రాజశేఖర్,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో విత్తనాల పంపిణీ! హాజరైన ఎమ్మెల్యే





**నేరడిగొండ జూలై 03(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సబ్సిడీ పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే డా. అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు 192 పత్తి విత్తనాల బ్యాగులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని, ఆధునిక పద్ధతుల్లో సాగు చేయాలన్నారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి (ఏఓ), ఏఈఓలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ పండరీ, మాజీ పిఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్, సాబ్లే సంతోష్, సుజీల్, శ్రీకాంత్ రెడ్డి, రాథోడ్ సురేందర్, ప్రతాప్ మరియు స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు 'ఎల్ఎస్‌డీ' వ్యాక్సినేషన్



**నేరడిగొండ, జులై 03 (ప్రజా జ్యోతి):** మండలంలో ముద్ద చర్మవ్యాధి (ఎల్ ఎస్ డి) నివారణ టీకాల పంపిణీ ముమ్మరంగా కొనసాగుతోంది.

ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పశువైద్యులు డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో పశువులకు ఎల్ఎస్‌డీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ టీకాల పంపిణీని గ్రామ సర్పంచ్ రూపవాత్ వెంకట్రామ్ చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించారు. డాక్టర్ రాథోడ్ జీవన్ మాట్లాడుతూ.. వ్యాధి సోకిన పశువులను వెంటనే మంద నుండి వేరు చేసి ప్రత్యేకంగా ఉంచాలి. బాధింత పశువులకు యాంటీబయోటిక్స్, పారాసెటమాల్ మరియు గాయాలకు యాంటీ సెప్టిక్ క్రీములను వాడాలి. పశువులకు వ్యాధి పూర్తిగా నయమైన తర్వాతే తిరిగి మందలోకి పంపించాలి. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకన్న, కూన సురేష్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.


## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు అవగాహన కల్పించిన కాంగ్రెస్ నాయకులు



**సోనాల, జులై 03 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలోని 224 బూత్‌లో గల ఓటర్ల ఇంటికి వెళ్లి, వారితో మమేకమై ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత ఎంత ముఖ్యమో చెప్తూ ఓటు కోల్పోతే సంక్షేమానికి పేదవాడు దూరమయ్యే ప్రమాదం ఉందని తెలియచేసారు.ఎన్యుమరేషన్ ఫార్మ్ ఎలా నింపాలో వివరిస్తూ వారందరి ఫారాలను నింపి వారందరినీ చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి హరిసింగ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్, బోథ్ నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు జంగళబోజన్న, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎలు బాశెట్టి సుదర్శన్, మద్దెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సంక్షేమ పథకాలు రైతులు సద్వినియోగ పరచుకోవాలి

సహకార సంఘం డైరెక్టర్ లోలపు పోశెట్టి



**సోనాల, జులై 03 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో కపాస్ క్రాంతి పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా రైతులకు 100% సబ్సిడీతో ఉచిత పత్తి గింజలతో పాటు, (హెచ్, డి, పీ, ఎస్) మరియు క్లోజర్ స్పేసింగ్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేయాలని వివరించారు. ఈ కంపెనీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవ మాట్లాడుతూ... రైతులు ఉచిత పత్తి గింజలు తీసుకెళ్లాలని, వ్యవసాయ శాఖ ద్వారా వచ్చినటువంటి సౌకర్యాలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, ఘన్పూర్ సర్పంచ్ మడవి రమాదేవి భీం రావు,ఏఈఓ ఉమ, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కోట ( కె) ఉప సర్పంచ్ మాధవ్, ప్రకాష్, గజ్జు,పవన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం..

- రూ.7 కోట్ల అభివృద్ధి పనులు.. బ్రహ్మోత్సవాలకు ముస్తాబు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జూలై 3 (ప్రజాజ్యోతి): వనపర్తి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వచ్చే ఏడాది మార్చిలో జరిగే బ్రహ్మోత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆలయంలో సుమారు రూ.7 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం





నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రహ్మోత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలుగానే కాకుండా వనపర్తి ప్రతిష్ఠను చాటిచెప్పే మహోత్సవాలుగా నిలిచేలా అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో నిర్వహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భక్తులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అధికారులు, ఉద్యోగులు, యువత, మహిళలు సహా ప్రతి ఒక్కరూ ఈ మహోత్సవాల విజయవంతానికి సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటికే రూ.6 కోట్లకు పైగా నిధులతో వివిధ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. మార్చిలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ప్రతి నెల సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ ఏర్పాట్లను దశలవారీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ వేడుకలను గతంలో ఎన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో ఆలయ ధర్మకర్త రఘునాథాచార్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరే రాములు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాముపై కలెక్టర్ నెలవారీ తనిఖీ

- ఈసీఐ మార్గదర్శకాల మేరకు భద్రతా ఏర్పాట్ల పరిశీలన

వనపర్తి ప్రతినిధి, జూలై 3 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వెనుక ఉన్న ఈవీఎంల భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా అమలవుతున్న భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు.



గోదాం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, భద్రతా వ్యవస్థలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఈసీఐ నిబంధనల మేరకు ప్రతి నెలా ఈవీఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే శుక్రవారం నెలవారీ తనిఖీ నిర్వహించినట్లు వివరించారు. ఈ తనిఖీలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం

- తాటిపాములలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జూలై 3 (ప్రజాజ్యోతి): వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాధా–రాజా గౌడ్, మాధవి–బాలచందర్ నాయుడు, గజ్జలయ్య లక్ష్మి లకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంట్లో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం



లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకుంటూ, గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎన్నిసార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. అద్దె ఇళ్లు, పాడుబడిన గుడిసెల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, సొంతింటి కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురుచూశామని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరై తమ సొంతింటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో తమ కలల ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేయడం జీవితంలో మరచిపోలేని ఘట్టమని చెప్పారు. తమకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# మఖ్తల్ మున్సిపాలిటీ అభివృద్ధే మంత్రి లక్ష్యం

-డ్రైనేజ్,రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించిన మాజీ ఉపసర్పంచ్ శేషగిరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 03 (ప్రజా జ్యోతి): పట్టణ ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి గుర్తించి వెంటనే డ్రైనేజ్ రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించడంతో ప్రధాన డ్రైనేజ్, మట్టి రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించడం జరిగిందని మంత్రి తమ్ముడు,మాజీ ఉప సర్పంచ్ వాకిటి శేషగిరి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో శ్రీ దోంగుల ఆంజనేయ స్వామి ఆలయం నుండి ఖానాపూర్ గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గ్రావిటీ కెనాల్ కాల్వ వరకు రోడ్డు మరమ్మతులతో పాటు పట్టణంలోని 3,4,14 వార్డుల నుండి వచ్చే వర్షపు నీటితో పాటు మురుగునీరు ప్రయాణించే ప్రధాన డ్రైనేజ్ పూడికతీతను మంత్రి తమ్ముడు వాకిటి శేషగిరి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ పికే. నరసింహ, ఐదో వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ నాయకులు గుంతల శివకుమార్ కాలనీ పెద్దలు మామిళ్ళ పెద్ద కిష్టప్ప కలసి హిటాచి వద్ద పూజలు నిర్వహించి డ్రైనేజ్ రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వాకిటి శేషగిరి మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం మంత్రి వాకిటి శ్రీహరి నాలుగో వార్డులో పర్యటించిన సందర్భంలో ఈ కాలనీలకు చెందిన రైతులు ప్రజలు డ్రైనేజ్ రోడ్డు వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్ల వారు పడుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకురావడంతో త్వరతగతిన ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న



పరిష్కరించాలని ఆదేశించడంతో రెండు రోజుల క్రితం కాలనీ పెద్దలతో కలిసి గత కొన్నేళ్ల నుండి మఖ్తల్ పట్టణం నుండి శ్రీ దోంగుల ఆంజనేయ స్వామి ఆలయం ముందు ఖానాపూర్ గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును, వివిధ కాలనీ నుండి ఖానాపూర్ చెరువులోకి వెళ్లే వర్షపు నీరు డ్రైనేజ్ ను పరిశీలించడం జరిగిందన్నారు. ఏళ్ల నాటి మట్టిరోడు, డ్రైనేజ్ సరిగ్గా లేకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి మంత్రి ఆదేశం మేరకు డ్రైనేజ్ రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించడం జరిగిందని ఆయన



తెలిపారు. అసలే వర్షాకాలం కావడంతో వీలైనంత త్వరగా రోడ్డు డ్రైనేజ్ పనులను పూర్తి చేస్తామన్నారు. అంతేకాకుండా గత కొంతకాలంగా మరుగుదొడ్లు లేక నాలుగో వార్డ్ లోని మారుతి నగర్ కాలనీకి చెందిన మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కౌన్సిలర్ నరసింహ ఈ కాలనీ మహిళలు,యువకులు మంత్రి దృష్టికి తీసుకురావడంతో వీలైనంత త్వరగా ప్రాథమిక పాఠశాల నుండి దోంగుల ఆంజనేయ స్వామి వరకు సిసి రోడ్డు డ్రైనేజ్, మరుగుదొడ్ల పనులను ప్రారంభించడం జరుగుతుందని వాకిటి శేషగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్, పీకే నర్సింహా, ఐదవ వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్,గుంతలి శివకుమార్ పెద్దలు మామిళ్ళ పెద్ద కిష్టప్ప,తిరుపతి నర్సిములు తిరుపతి వెంకటేష్ జైరామ్ కుర్వ లింగం అంబ్రెష్ నాగరాజు రైతులు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే మేఘా రెడ్డి

- ఏదుల ముంపు బాధితులకు రూ.2.34 కోట్ల చెక్కుల పంపిణీ

వనపర్తి, జూలై 3 (ప్రజాజ్యోతి): వనపర్తి నియోజకవర్గంలోని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో ముంపునకు గురైన కొంకలపల్లి గ్రామానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2.34 కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. వనపర్తి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ నిర్మాణం కారణంగా పొలాలు, ఇండ్లు కోల్పోయి పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చిందని, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ తమ సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి నష్టపరిహారం అందజేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. పొలాలు, ఇండ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను



తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ముంపు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, గోపాల్పేట ఉమ్మడి మండల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు సత్యశీలారెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సుల్తాన్‌పూర్ గ్రామ సర్పంచ్ బాలనాగయ్య, మాజీ మండలాధ్యక్షుడు పర్వతాలు, లోడి రఘు, ఆర్డీవో, ఎమ్మార్వో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి రాయాల్సిన ఎస్ఐఆర్ ను కిరాణం షాపులో రాస్తారా

-బిఎల్ఓస్ పనితీరుపై మాజీ ఎమ్మెల్యే ఫైర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 03 (ప్రజా జ్యోతి): బిఎల్ఓస్ ఓ కిరాణా షాప్ లో కూర్చుని ఎస్ ఆర్ ఐ ఫామ్స్ ను రాస్తున్న పేరుపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి అగ్ర వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు తెలుసుకొని ఎస్ ఆర్ ఐ ఫామ్ ను రాయడం పక్కనపెట్టి వారికి ఇష్టం వచ్చినట్లు ఎస్ఆర్ఐ ఫామ్



ను ఫిలప్ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఇంటింటికి వెళ్లి ఓటర్ల కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని రాయాల్సిన ఎస్ఆర్ఐ ఫామ్ ను మఖ్తల్ మున్సిపాలిటీలోని 12వ వార్డులో షరీఫా మసీదు దగ్గర ఓ కిరాణం షాపులో బిఎల్ఓలు రాస్తున్నది గమనించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి స్థానిక తాసిల్దార్ సతీష్ కుమార్ ను అక్కడికి పిలిపించి బిఎల్ఓల పనితీరుపై ప్రశ్నించారు. ఎస్ఆర్ఐ ప్రక్రియలో ఏ ఒక్క పొరపాటు జరిగిన ఒక ఓటరు తన యొక్క ఓటు హక్కును కోల్పోయే అవకాశాలు ఉంటాయని ఇంత నిర్లక్ష్యం సరైంది కాదని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ సతీష్ కుమార్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్క బిఎల్ఓ ఇంటింటికి తిరిగి ఎఫ్ఐఆర్ ఒక క్రియను పూర్తి చేయాలని బిఎల్ఓలకు తెలపడం జరిగింది.

# నల్లకుంట శివాలయ ప్రారంభోత్సవానికి ఎంపీ డీకే అరుణ సహకారం హామీ

గద్వాల జూలై 3(ప్రజా జ్యోతి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణంలో పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ భరత్ సింహారెడ్డిని నల్లకుంట శివాలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా నల్లకుంట శివాలయ నిర్మాణాన్ని రాతి కట్టడ శైలిలో పూర్తిచేసినట్లు కమిటీ సభ్యులు ఎంపీకి వివరించారు.త్వరలో నిర్వహించనున్న శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ,ప్రారంభోత్సవ తేదీని ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే,శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కమిటీ సభ్యులు ఎంపీ డీకే అరుణను



కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ, ప్రారంభోత్సవ కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక సహకారంతో పాటు అన్ని విధాలా తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లకుంట శివాలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేశు (కౌన్సిలర్),ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాలు, వెంకట్రాములు,పరమాల రామ్‌రెడ్డి,కోశాధికారి శాసనూరు నాగరాజు శెట్టి,కార్యదర్శులు సోనీ వెంకటేష్,కటికే బాలాజీ,అల్లంపల్లి వెంకటేష్‌తో పాటు నల్లకుంట శివాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా బీజేపీ సీనియర్ నాయకులు బండల వెంకట్‌రాములు,పలువురు నల్లకుంట శివాలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- కొత్తకోట పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి, జూలై 3 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత



ఇవ్వాలని, నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. గర్భిణీలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, ప్రతి గర్భిణికి తప్పనిసరిగా రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. హీమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్న వారికి అవసరమైన మందులు, పోషకాహార సూచనలు అందించి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం లేబర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, ప్రసవాలకు వచ్చే గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్య రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ పరిమళ, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# బాలికల బంగారు భవిష్యత్తుకు ఆర్జేడీ సోమిరెడ్డి బాసట

- దాతృత్వంతో కేజీబీవీకి రూ.లక్ష విలువైన పరికరాలు.. నీట్, ఎంసెట్ లక్ష్యంగా ముందుకు సాగాలని విద్యార్థినులకు ప్రేరణ

మహబూబ్‌నగర్, జూలై 3 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న నిరుపేద బాలికలు ఉన్నత విద్యతో జీవితాలను మార్చుకోవాలన్న సంకల్పంతో హైదరాబాద్ ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. విద్యార్థినుల సంక్షేమాన్ని తన




బాధ్యతగా భావిస్తూ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా సుమారు రూ.1 లక్ష విలువైన ఆధునిక పరికరాలను మహబూబ్‌నగర్ అర్బన్ కేజీబీవీకి అందజేసి బాలికల పట్ల తన దాతృత్వాన్ని చాటారు. శుక్రవారం మహబూబ్‌నగర్ అర్బన్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి, జీసీడీవో అస్త్రఖాద్రి సమక్షంలో ఎస్‌వీఎస్ ఆసుపత్రి సంస్థ తమ సీఎస్ఆర్ నిధులతో అందించిన మూడు 25 లీటర్ల గీజర్లు, 15 కిలోల సామర్థ్యం గల రోటీ మేకింగ్ మిషన్, 16 కిలోల స్టీల్ కుక్కర్, 20 లీటర్ల సామర్థ్యం గల ఎనిమిది కూల్ వాటర్ బాటిళ్లను కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ కేజీబీవీలు కేవలం పాఠశాలలు మాత్రమే కాకుండా పేద కుటుంబాల బాలికల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన విద్యా కేంద్రాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత వసతి, పోషకాహారం, డిజిటల్ విద్య, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ వంటి అవకాశాలను పూర్తిగా వినియోగించుకుని ప్రతి విద్యార్థిని నీట్, ఎంసెట్, జేఈఈ వంటి పరీక్షల్లో ప్రతిభ కనబర్చి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, సివిల్ సర్వెంట్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల బాలికలు తమ ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించిన ఆయన, ఒక బాలిక ఉన్నత విద్యను అభ్యసిస్తే ఒక కుటుంబమే కాదు భావితరాల భవిష్యత్తు మారుతుందని అన్నారు. అందుకే బాలికల విద్యకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధుల



ద్వారా సహకరిస్తున్న ఎస్‌వీఎస్ సంస్థను ఆయన అభినందిస్తూ, మరిన్ని సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలకు తోడ్పాటు అందించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయ్‌కుమారి మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సమయపాలన అలవర్చుకుని పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి ప్రత్యేక చొరవతో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు అందుబాటులోకి రావడంతో కేజీబీవీ అధికారులు, ఉపాధ్యాయులు ఆయనకు శాలువాతో ఘన సత్కారం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధికారులు విద్యార్థినులతో మమేకమై వారి విద్యాభ్యాసం, వసతి సౌకర్యాలు, పోటీ పరీక్షల సన్నద్ధతపై ఆరా తీసి మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శంకరమ్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎస్‌వీఎస్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వెంకట్రాంనగర్‌లో వైభవంగా శ్రీ సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

ముఖ్య అతిథిగా హాజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

వడ్డేపల్లి జూలై 03(ప్రజా జ్యోతి): వడ్డేపల్లి మండలం వెంకట్రాంనగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ అమ్మవారి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు



తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు గౌడ్,మాజీ సర్పంచ్ గొంగల్ల ఆంజనేయులు,నరసింహ గౌడ్,పెద్ద సవారి లక్ష్మన్న,లింగన్న,రామకృష్ణ,బి.కృష్ణ,గ్రామ పెద్దలు,మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పట్టణంలో మురికి నీటి గుంటలు, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి





**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 3 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని పురపాలక సంఘ కార్యాలయాలలో డ్రైడే ఫ్రై డే నిర్వహించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.ఇందులో భాగంగా పురపాలక సంఘ కార్యాలయము, భూపాలపల్లి రాంనగర్ యందు శుక్రవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి ఎల్ విజయలక్ష్మి , మున్సిపల్ చైర్ మెన్ బుర్ర కొమురయ్య మరియు మున్సిపల్ కమిషనర్ కే ఉదయ్ కుమార్, 16వ వార్డు కౌన్సిలర్ జ్యోతుల మంజుల గార్ల ఆధ్వర్యంలో డ్రైడ్ ఫ్రైడే నిర్వహించడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కాలనీవాసులకు డ్రై డే ఫ్రై డే యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, పట్టణంలో నీటి నిల్వలు మురికిగుంటలు లేకుండా చూసుకోవాలని దోమల నివారణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మెప్మా డి ఎం సి వేములవాడ రాజేశ్వరి, సి.ఓ నిర్మల, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మరింత పురోగతి సాధించాలి


### గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి
### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 03 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజమైన అర్హులైన నిరుపేదలకు పక్కా ఇళ్లు అందేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఆయా మండలాల వారీగా సమీక్షిస్తూ, గ్రౌండింగ్, స్లాబ్, రూఫ్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు. రెండవ విడత కి సంబంధించి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు తొలి ప్రాధాన్యతనిస్తూ అర్హులను ఎంపిక చేయాలని తెలిపారు. ఎలాంటి అనర్హులు లబ్ధి పొందకుండా, పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేస్తూ గ్రౌండింగ్, బేస్‌మెంట్, రూఫ్ దశల వారీగా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మరింత పురోగతి సాధించేలా సమన్వయంతో పని చేసి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నిజమైన పేదలందరికీ గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, డిఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## జులై 10 న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

### – విద్యాశాఖ మంత్రిని నియమించాలి..
### – ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసప్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు.



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జూలై 3 :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించి, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసప్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల ఖాళీలు భారీగా పేరుకుపోయినా భర్తీ చేయడం లేదు.సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం,ప్రైవేటీకరణకు ప్రోత్సాహం ఇస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతోంది.ఎన్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధిపై అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించింది. విద్యార్థుల సమస్యలపై స్పందించకుండా కాలయాపన చేయడం దురదృష్టకరం.విద్య హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం, విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలి. జులై 10వ తేదీన తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను పాఠశాల,కళాశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లేరావు బన్నీ, స్మరణ్, రాజుల శివ, దొగ్గల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతమే రైతుల అభ్యున్నతికి బాట

• జిల్లా సహకార అధికారి బి.మోహన్ • ధర్మసాగర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహణ




**ధర్మసాగర్, జూలై 3 (ప్రజా జ్యోతి) :** కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల సందర్భంగా ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార అధికారి బి.మోహన్, కేటీసీటీసీ ప్రిన్సిపాల్ యాకుబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు కీలకమని, ప్రతి రైతు సహకార సంఘాలతో అనుసంధానమై ప్రభుత్వం అందిస్తున్న సేవలు, రుణాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంలో రైతుల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం సహకార రంగం ప్రాధాన్యత, రైతులకు అందుతున్న సేవలు, భవిష్యత్‌లో చేపట్టనున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ డొమైన్ నిపుణుడు నరేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాద కుమారస్వామి, డైరెక్టర్లు బిల్లా అమరేందర్ రెడ్డి, బొడ్డు లెనిన్, పోలుమారి విజయ, మడికంటి రాజయ్య, జంగా వీరయ్య, ధర్మసాగర్ డీసీసీ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ కార్యదర్శి పింగిలి రాజిరెడ్డి, కార్యాలయ సిబ్బంది ఆవుల కుమారస్వామి, బొడ్డు ప్రభుదేవ్, పోలుమారి ప్రవీణ్ కుమార్, కలకోటి మురళీకృష్ణ, రాజేందర్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి.. పర్యావరణాన్ని కాపాడాలి





**హసన్‌పర్తి, జులై 3 (ప్రజాజ్యోతి) :** ఒక్కసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారామ్ కర్ణ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకొని 66వ డివిజన్ పరిధిలోని హసన్ పర్తి సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రధాన పర్యావరణ సమస్యల్లో ప్లాస్టిక్ కాలుష్యం అత్యంత ప్రమాదకరమైనదని తెలిపారు. ప్లాస్టిక్ సంచులు, సీసాలు, ఇతర వస్తువుల విచ్చలవిడిగా వినియోగం వల్ల భూమి, నీరు, జీవావరణం కలుషితమవడంతో పాటు జీవ వైవిధ్యానికి తీవ్ర ముప్పు ఏర్పడుతోందన్నారు. ప్రతి ఏడాది ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుండగా, అందులో గణనీయమైన పరిమాణం ప్రకృతిలో కలిసిపోతూ కాలుష్యానికి కారణమవుతోందని పేర్కొన్నారు. మన దేశంలోనూ ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య రోజురోజుకూ పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ సంచులకు బదులుగా బట్ట సంచులను వినియోగించాలని సూచించారు. పర్యావరణ మిత్ర పాఠశాలగా గత మూడు దశాబ్దాలుగా మొక్కల పెంపకం, మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ, ప్లాస్టిక్ నిషేధ ప్రచారం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు.

పాఠశాలలో ఉక్కు పాత్రల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వివాహాలు, ఇతర శుభకార్యాలకు ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులోనూ పర్యావరణ హిత కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని వెల్లడించారు.విద్యార్థులు తమ కుటుంబాలతో పాటు సమాజంలోనూ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయుడు గూడూరు లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా డైరీతో పాడి రైతులకు మహర్దశ..!





– సంగెం మండలంలో అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

– పాల దిగుబడి, నాణ్యతపై రైతులతో ముఖాముఖి

**సంగెం, జూలై 03 (ప్రజాజ్యోతి) :** మండలంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న 'పరకాల మహిళా డైరీ' పనులను వేగవంతం చేయడంలో భాగంగా నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు (చీణణదీ) ఉన్నతాధికారుల బృందం శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించింది. డైరీ ఏర్పాటుకు జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా ఎన్‌డీడీబీ బోర్డు మెంబర్ డాక్టర్ రాజేశ్వరి, సీనియర్ మేనేజర్ డాక్టర్ అరుణ్, డిప్యూటీ మేనేజర్ డాక్టర్ రాజేశ్వరరావు తదితరులు మండలంలోని పశువుల సంఖ్య, ప్రస్తుత పాల దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యాలు మరియు పాల నాణ్యత ప్రమాణాలపై స్థానిక రైతులు, మహిళలతో ముఖాముఖి మాట్లాడి వివరాలు సేకరించారు. మహిళా డైరీ ఏర్పాటు ద్వారా స్థానిక మహిళా రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని అధికారులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో ఎన్‌డీడీబీ ప్రతినిధులు అంజనా శేషుతో పాటు సెర్ప్ డైరెక్టర్, డీఆర్‌డీఓ నాగ పద్మజ, ఏడీఆర్‌డీఓ శ్రీనివాస్, డీవీఏహెచ్‌ఓ బాలకృష్ణ, పరకాల ఇందిరా మహిళా డైరీ జీఎం కృష్ణ, డీపీఎం వరలక్ష్మి, ఏపీఎంలు గుజ్జుల రాజ్ కుమార్, ఫామ్ సారయ్య అలాగే శాంతి మండల సమైక్య అధ్యక్షురాలు ఉమాదేవి, బండి రాధిక, మండల పార్టీ అధ్యక్షులు ఇండ్ల రవి, నాయకులు మాధవ రెడ్డి, నరహరి, స్థానిక సీసీలు మరియు పెద్ద సంఖ్యలో మహిళా రైతులు పాల్గొన్నారు.

## కదనరంగంలోనైనా..కష్టాల్లోనైన క్యాడర్ వెంటే 'చల్లా'..!

– కార్యకర్తలకు ఆపద్బాంధవుడు..మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శల పర్వం..

– తిమ్మాపూర్ ఎలుగూరు రంగంపేటల్లో పర్యటన..

– మృతుల కుటుంబాలకు పరామర్శ,గాయపడ్డ నేతకు ధైర్యం





**సంగెం, జూలై 03 (ప్రజాజ్యోతి) :** పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం రోజున మండలంలోని తిమ్మాపురం ఎల్గుర్ రంగంపేట గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, వివిధ కారణాలతో బాధల్లో ఉన్న పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలను, స్థానికులను పరామర్శించారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన నూర నర్సయ్య నివాసానికి చల్లా ధర్మారెడ్డి వెళ్లారు. అక్కడ నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఎలుగూరు రంగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు షాబోతు శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ధర్మారెడ్డి ఆయనను పరామర్శించారు. శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇదే గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఇమ్మడి సంతోష, యాకయ్యల కుటుంబాలను కూడా ఆయన పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ పరామర్శల కార్యక్రమంలో చల్లా ధర్మారెడ్డి వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొండాపురంలో గ్రామ రెవెన్యూ సరిహద్దుల నిర్ధారణ, భూముల రీ సర్వే నిర్వహణ దాని ప్రాముఖ్యతపై గ్రామసభ ఎం.శ్రీనివాస్





### అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్)

**రాయపర్తి జూలై 3 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం – – కొండాపూర్ గ్రామంలో గ్రామ రెవెన్యూ సరిహద్దుల నిర్ధారణ మరియు భూముల రీసర్వే నిర్వహణకు శుక్రవారం గ్రామసభను ప్రభుత్వ ఆదేశానుసారం, వరంగల్ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, తెలంగాణ సర్వే మరియు సరిహద్దుల చట్టం, 1923 లోని సెక్షన్ 6(1) ప్రకారం గ్రామ రెవెన్యూ సరిహద్దుల నిర్ధారణ మరియు రీసర్వే నిర్వహణ కార్యక్రమంలో భాగంగా రాయపర్తి మండలం, కొండాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించబడింది.ఈ గ్రామసభ కు వరంగల్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) ఎం.శ్రీనివాసులు హాజరై గ్రామ రెవెన్యూ సరిహద్దుల నిర్ధారణ, భూముల రీసర్వే నిర్వహణ విధానం, దాని ప్రాముఖ్యత, గ్రామ ప్రజల భాగస్వామ్యం, సర్వే ప్రక్రియలో పాటించాల్సిన అంశాలు మరియు ప్రజల సహకారం గురించి వివరంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాజేంద్రాచారి , కొండాపూర్ గ్రామ సర్పంచ్ కనుకుంట్ల మంజుల , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంధ్య రాణి, జీ పీ ఓ రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సయ్య పాల్గొన్నారు. గ్రామసభలో గ్రామ ప్రజలు, రైతులు, భూ యజమానులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ రెవెన్యూ సరిహద్దుల నిర్ధారణ, భూముల రీసర్వే నిర్వహణ, సర్వే ప్రక్రియ, భూ రికార్డుల నవీకరణకు సంబంధించిన అంశాలపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థులు తమ అభిప్రాయాలు, సూచనలు మరియు అభ్యంతరాలను అధికారులకు తెలియజేసారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రీసర్వే కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు. గ్రామసభ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## బైకు దొంగ అరెస్టు..
## వాహనం స్వాధీనం




**హసన్‌పర్తి, జులై 3(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ద్విచక్ర వాహన దొంగతనం కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ.80 వేల విలువైన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.హసన్‌పర్తి సీఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన పొనగంటి రాజు గత నెల 28న తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా వంగపహాడ్ గ్రామ సమీపంలో ఇంధనం అయిపోయింది. దీంతో సమీపంలోని ఓ వైన్ షాపు వద్ద వాహనాన్ని నిలిపి అలసటతో నిద్రపోయాడు. ఈ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అతని జేబులో ఉన్న తాళాలు అపహరించి ద్విచక్ర వాహనంతో పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ ఆధ్వర్యంలో ఎస్సై పి.గోవర్ధన్, పోలీసు సిబ్బంది బావ్‌సింగ్, భరత్‌కుమార్‌లు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని భీజాపూర్ జిల్లాకు చెందిన తెల్లం మహేష్(25)గా అతడిని గుర్తించారు. ఉపాధి కోసం హనుమకొండకు వచ్చిన నిందితుడు స్వగ్రామానికి వెళ్లేందుకు డబ్బులు లేక ఈ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. దొంగిలించిన ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా నిందితుడిని పట్టుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ దర్యాప్తులో స్టేషన్ సిబ్బంది సుమన్, మహేందర్, పూర్ణచారి, అశోక్, సురేష్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీ సెంటర్లలో అడ్మిషన్ల సంఖ్యను పెంచదానికి కృషి చేయాలి



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జూలై 3 :** తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం హైదరాబాద్ (ఓపెన్ స్కూల్ సొసైటీ) ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ లలో ప్రవేశముల కొరకు వయోజన విద్య మరియు డిఆర్డిఏ, స్వయం సహాయక బృందం, టాస్ అధ్యయన కేంద్రాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి నిర్వహించారు. పదవ తరగతిలో 900 ఇంటర్మీడియట్లో 600 అడ్మిషన్లు పొందేటట్లు కృషి చేయాలి అన్నారు.ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాశులను అక్షరాస్యులుగా మార్చే క్రమంలో డిఆర్డిఏ మరియు మెప్మా స్వయం సహాయక బృందాలు నిరక్షరాస్యలను గుర్తించి సెప్టెంబర్ లో జరగబోయే జాతీయ సార్వత్రిక విద్యాసంస్థ నిర్వహించెడి పరీక్షకు సన్నద్ధులు చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ మరియు ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్, వయోజన విద్య ఉపసంచాలకులు వేణుగోపాల్, డిఆర్డిఏ అధికారి బాలకృష్ణ, మెప్మా డీ.ఎం.సీ రాజేశ్వరి, ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లు, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, చల్ల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించి బహుమతులను అందించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూలై 3 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా 'రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇల్లబెల్లి సంపత్ – రామ, ఇల్లబెల్లి ప్రవీణ్ – సరితా, మేన కోడలు సత్య – పవన్ కళ్యాణ్ల ల వివాహం పాలకుర్తి ఎస్ ఎల్ ఎం ఫంక్షన్ హాల్లో జరుగగా ఈ వేడుకలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందించిన శుభాకాంక్షలు తెలిపిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, చందు రామ్, స్థానిక పార్టీ ముఖ్య నాయకులు అయిన గిరిక సురేష్, ఎండీ అన్వార్, బూడిద శ్రీధర్ బూడిద సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్వే విధుల్లో ఉన్న మహిళా బీఎల్ఓపై సర్పంచ్ దౌర్జన్యం..

**అనంతగిరిలో అంగన్వాడిల ధర్నా!**

**రంగంలోకి దిగిన ఆర్డీఓ..**

**చర్యలకు హామీ! ఆర్డీవో సూర్య నారాయణ**

అనంతగిరి జూలై 03 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పాలవరం తండా గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సర్వే విధులు నిర్వహిస్తున్న మహిళా బీఎల్ఓ విజయపై స్థానిక గ్రామ సర్పంచ్ భూక్యా నారాయణ తీవ్రస్థాయిలో దౌర్జన్యానికి దిగారు. విధి నిర్వహణలో ఉన్న ఆమెను నానా దుర్భాషలాడుతూ, మానసిక వేధింపులకు గురిచేయడమే కాకుండా, ప్రభుత్వ సర్వేను ముందుకు సాగకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, మహిళా ఉద్యోగిని అని కూడా చూడకుండా సర్పంచ్ ప్రవర్తించిన తీరుపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.



**ఎంఆర్ఓ కార్యాలయం ముందు అంగన్వాడిల బైఠాయింపు:**

తమ తోటి ఉద్యోగిని విజయపై సర్పంచ్ భూక్యా నారాయణ చేసిన దౌర్జన్యాన్ని నిరసిస్తూ మండలంలోని అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతగిరి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు వారు ఉధృత నిరసన చేపట్టారు. కార్యాలయం వద్ద బైఠాయించి సర్పంచ్‌కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బాధితురాలికి సర్పంచ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఆయనపై తక్షణమే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



**సీఐటీయూ పూర్తి మద్దతు:**

అంగన్వాడి టీచర్లు చేపట్టిన ఈ న్యాయమైన పోరాటానికి సీఐటీయూ జిల్లా కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సోమపంగు రాధాక్రిష్ణ స్వయంగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా మహిళలు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తుంటే ఇలాంటి వేధింపులకు గురిచేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. రాజకీయ బలంతో అడ్డువచ్చే ఇలాంటి నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

**రంగంలోకి దిగిన ఆర్డీఓ.. చర్యలకు హామీ!:**

ఆందోళన ఉధృతంగా మారడంతో విషయం తెలుసుకున్న కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ రావు తక్షణమే అనంతగిరి ఎంఆర్ఓ కార్యాలయానికి చేరుకున్నారు. నిరసనకారులతో ఆయన మాట్లాడి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దౌర్జన్యం చేయడం చట్టరీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు. బాధ్యులైన సర్పంచ్ భూక్యా నారాయణపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ రాతపూర్వకమైన హామీ ఇచ్చారు. ఉన్నతాధికారి నుండి స్పష్టమైన హామీ లభించడంతో అంగన్వాడి టీచర్లు, నాయకులు తమ నిరసనను తాత్కాలికంగా విరమించారు.

## అప్పికట్ల నారాయణ మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల జులై 3 ప్రజా జ్యోతి: మునగాలమండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన అప్పికట్ల నారాయణ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా భారతీయ క్రైస్తవ దినోత్సవం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 03(ప్రజాజ్యోతి): సూర్యాపేట పట్టణ కేంద్రం 5వ వార్డు,శాంతినగర్ తన నివాసంలో తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు బేతెస్ధ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 3ని భారతదేశంలో "ఇండియన్ క్రిస్టియన్ డే" లేదా "యేసు క్రీస్తూ భక్తి దివస్" గా జరుపుకుంటరని,52 ఎ డి లో భారతదేశానికి సువార్తను తీసుకువచ్చిన సెయింట్ థామస్ (అపొస్తులుడైన తోమా) జ్ఞాపకార్థం ఈ రోజును ఎంపిక చేశారనీ,క్రైస్తవ చరిత్రను,భారతదేశంలో వారి సాంస్కృతిక సేవలను ఈ రోజున స్మరించుకుంటారనీ ఇండియన్ క్రిస్టియన్ డే 2021లో భారతదేశంలోని అన్నీ క్రైస్తవ సంఘాల నాయకులు ఏకగ్రీవంగా ఈ దినోత్సవాన్ని ప్రకటించారనీ క్రీస్తు శిష్యుడైన తోమా భారతదేశంలోని కేరళ ప్రాంతానికి వచ్చి,ఆ తర్వాత 72 ఎ డి లో చెన్నై (మైలాపూర్) వద్ద హతసాక్షి అయ్యారని అన్నారు భారతదేశ సంస్కృతిలో భాగస్వాములుగా ఉంటూ,యేసు క్రీస్తు సందేశాన్ని మరియు భారతదేశంలో 2,000 సంవత్సరాల క్రైస్తవ చరిత్రను గుర్తుచేసుకోవడం దీని ముఖ్య ఉద్దేశం అనీ ఈ రోజును ప్రపంచవ్యాప్తంగా కూడా సెయింట్ థామస్ డే గా జరుపుకుంటారనీ,మొట్టమొదట క్రైస్తవ విశ్వాసంలోకి మారింది బ్రాహ్మణ సహోదరులు వారి కుటుంబ సభ్యులు ప్రస్తుతం కొన్ని కోట్ల మంది క్రైస్తవ సన్మార్గం,శాంతి మార్గమములో నడుస్తున్నారని అనీ అన్నారు.



## పుస్తకాల పేరుతో ప్రైవేటు పాఠశాలల దోపిడి

మునగాల, జూలై 03 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మొదటి తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాల ఫీజు పేరుతో సుమారు రూ.4 వేల వరకు తీసుకుంటున్నట్లు పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేయడం వల్ల తమపై ఆర్థిక భారం పడుతోందని వారు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాలు, స్టేషనరీ తదితర వస్తువులను తప్పనిసరిగా తమ వద్దనే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నాయని కూడా కొందరు ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న ఫీజుల వసూళ్లపై విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నూతన మండల అధ్యక్షుడిగా కాసర్ల కోటేశ్వరరావు

మునగాల, జూలై 3 (ప్రజా జ్యోతి): మునగాల మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కాసర్ల కోటేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా కాసర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శ్రమిస్తానని అన్నారు. ఈ బాధ్యతలను తనకు అప్పగించేందుకు సహకరించిన రాష్ట్ర పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వెల్లడించారు.



## బీసీలకే పట్టం కట్టిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం

### సర్పంచుల సంఘం అధ్యక్షుడు మట్టయ్య

మునగాల, జూలై 03 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలో నూతన అధ్యక్షుడిగా బీసీ వర్గానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్, ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వర రావును నియమించిన సందర్భంగా ఆయనకు మునగాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మట్టయ్య మాట్లాడుతూ, బీసీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సముచిత గుర్తింపు కల్పిస్తూ కీలక పదవులను అప్పగించడం అభినందనీయమని అన్నారు. బీసీలను గుర్తించి అధ్యక్ష పదవిని కాసర్ల కోటేశ్వరరావుకు కట్టబెట్టిన రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తోందని పేర్కొన్నారు. కోటేశ్వరరావు నాయకత్వంలో మండలంలోని సర్పంచుల సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల అభివృద్ధికి మరింత కృషి జరుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## నాగారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా కన్నెబోయిన వెంకట భిక్షం

### పార్టీ బలోపేతమే లక్ష్యం.. గ్రామస్థాయిలో కాంగ్రెస్‌ను మరింత పటిష్ఠం చేస్తాం

నాగారం జూలై 03 ప్రజా జ్యోతి: నాగారం మండల కాంగ్రెస్ పార్టీకి కొత్త నాయకత్వం లభించింది. మండల కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా కన్నెబోయిన వెంకట భిక్షంను పార్టీ రాష్ట్ర నాయకత్వం నియమించింది. ఈ నియామకంతో మండల కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంకట భిక్షంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కన్నెబోయిన వెంకట భిక్షం మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తలకు అండగా నిలవడం తన తొలి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలే కాంగ్రెస్‌కు వెన్నెముక అని పేర్కొంటూ, వారి సమిష్టి కృషితో మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి విజయపథంలో నడిపిస్తామని చెప్పారు.తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధిష్ఠానం, జిల్లా, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, మండల నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలవ్యాప్తంగా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు గ్రామ కమిటీలను చురుకుగా పనిచేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని, సమన్వయంతో ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.వెంకట భిక్షం నియామకాన్ని మండలంలోని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు స్వాగతించారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి అవసరమైన అన్ని కార్యక్రమాల్లో సమష్టిగా పాల్గొని మండలంలో కాంగ్రెస్ జెండాను మరింత ఎగురవేస్తామని ఆయన,నాయకులు పేర్కొన్నారు.

## బాలు నాయక్ జన్మదినాన్ని సేవా దినోత్సవంగా నిర్వహించిన ఎన్ఎస్‌యూఐ

మల్లేపల్లి, జులై 03,(ప్రజాజ్యోతి): దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ సహకారంతో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) దేవరకొండ నియోజకవర్గ నాయకులు, గుర్రపు తండా సర్పంచ్ రామావత్ సేవా నాయక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి నేనావత్ జ్యోతి ప్రసన్న బాలు నాయక్, యువజన నాయకులు నేనావత్ దేవరన్ నాయక్ హాజరై రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, ఒక వ్యక్తి చేసిన రక్తదానం పలువురి ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. యువత సేవాభావంతో ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్‌యూఐ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ సేవా నాయక్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాసేవే



లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఆనందదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఆంజనేయులు, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ యేకుల రాజారావు, రఫీక్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పసుపులేటి శివ, గుండాల రాజేష్ యాదవ్, రామావత్ జగన్ నాయక్, రామకృష్ణ, కృష్ణ యాదవ్, రాములు, యేకుల అనిత సురేష్, పంబాల పర్వతాలు, కుమార్, తుకారం, రమేష్ బాబు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో వైభవంగా ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన వేడుకలు

దేవరకొండ, జూలై 3, (ప్రజాజ్యోతి): దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్, వారి సతీమణి శ్రీమతి జ్యోతి ప్రసన్న బాలు నాయక్, కుమారుడు దేవరన్ నాయక్‌ను పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, గజమాలలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత, నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సహకారంతో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి గ్రామ అభివృద్ధి, ప్రతి కుటుంబ సంక్షేమమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో, హర్షాతిరేకాల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి.





## నల్గొండ జిల్లా డీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా వంగూరి శ్రవణ్

నకిరేకల్, జూలై 3 (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం నల్గొండ జిల్లా వైస్ చైర్మన్‌గా కేతేపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన వంగూరి శోభన్ బాబు (శ్రవణ్) నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ పెండ్యాల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం వంగూరి శోభన్ బాబు (శ్రవణ్)కు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగూరి ప్రసాద్ మాదిగ, వంగూరి నర్సింహా, వంగూరి సురేష్, హేమలత, వార్డ్ సభ్యుడు వంగూరి అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు వంగూరి నకిరేకంటి అనిల్, ఆర్ట్స్ శేన్నం శశాంక్, వెంకటేష్, బొజ్జ గిరి, బొజ్జ చంటి తదితరులు పాల్గొన్నారు.



## బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ వేమన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి,జూలై 3, (ప్రజాజ్యోతి): కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ వేమన్ రెడ్డి జన్మదిన వేడుకలను బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా సంఘం నాయకులు కేక్ కట్ చేసి, డాక్టర్ వేమన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సామాజిక సేవలో ముందుండే నాయకుడిగా ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్ నాయక్, బంజారా సంఘం నాయకులు భీమ్ సింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ జగన్ నాయక్, మాజీ సర్పంచ్ రాములు నాయక్, ప్రస్తుత సర్పంచ్‌లు రాము నాయక్, సేవ నాయక్, ఉప సర్పంచ్ నాగరాజ్ నాయక్, బంజారా సంఘం నాయకులు వస్రం నాయక్, మోహన్ నాయక్, అఖిల్ నాయక్‌తో పాటు పలువురు బంజారా సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ వేమన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



### గన్నారం గ్రామంలో దళితులపై
# దాడిని నిరసిస్తూ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

**ఇందల్వాయి, (ప్రజాజ్యోతి)జూలై 3:** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో దళితులపై జరిగిన దాడిని నిరసిస్తూ పలువురు దళితులు శుక్రవారం ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు. గ్రామంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలను వెంటనే అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ, గన్నారం గ్రామంలో దళితులపై జరిగిన దాడికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దళితులపై అమలు చేస్తున్న గ్రామ బహిష్కరణను తక్షణమే రద్దు చేయాలని కోరారు. అలాగే, "మా భూమి మాకు






కావాలి", "వీడీసీని రద్దు చేయాలి" అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని బాధిత దళిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని, భూమి సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ మహేష్ సాయిలు నాయకులు, దళిత మహిళలు, యువకులు పిల్లలు పెద్దలుసంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

### బోధన్ మండలం నర్సాపూర్ గ్రామంలో
# తెలంగాణ భూముల భూ భారతి రిసర్వే

● కార్యక్రమంపై గ్రామ సభ అవగాహన సదస్సు

**ప్రజాజ్యోతి.బోధన్ జులై 3..** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలో నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ భూముల రి సర్వే భూభారతి కార్యక్రమం పై అవగాహన గ్రామసభ అవగాహన సదస్సు నిర్వహించారు. తేదీ 03-07-2026 న బోధన్ మండలం నర్సాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూ భారతి -- తెలంగాణ భూముల రీ-సర్వే కార్యక్రమం పై గ్రామ సభ అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సహాయ సంచాలకులు, సర్వే మరియు భూ రికార్డుల శాఖ, నిజామాబాద్, తహసీల్దార్ బోధన్, కౌన్సిలర్స్





,శరత్ రెడ్డి, దాము మాజీ మునిసిపల్ చైర్మన్ ఎల్లం గార్లు మరియు సర్వే శాఖ అధికారులు, అధికారులు, గ్రామ కౌన్సిలర్లు, రైతులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు భూముల రీ-సర్వే యొక్క ముఖ్య ఉద్దేశాలు, భూ రికార్డుల ఖచ్చితత్వం, రైతులకు కలిగే ప్రయోజనాలు, సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం మరియు ప్రభుత్వ మార్గదర్శకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు తమ భూ వివరాలను సరిచూసుకొని రీ-సర్వే కార్యక్రమానికి సహకరించాలని అధికారులు సూచించారు.

### మహిళా సంఘాల
# సభ్యులకు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం

● శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 3:** కంగ్టి మండల కేంద్రంలో స్పేర్స్ సంస్థ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీ.హెచ్.సీ) సంయుక్త ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య (ఎస్.హెచ్.జీ) సభ్యుల కోసం ఉచిత బృహత్ ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని శుక్రవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుటుంబానికి, సమాజానికి వెన్నెముకలాంటి మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఒకే వేదికపై వివిధ రకాల వైద్య పరీక్షలు





అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. స్పేర్స్ సంస్థ, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సమన్వయంతో ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మహిళలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శిబిరంలో మహిళలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, స్పేర్స్ సంస్థ ప్రతినిధులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాణాపూర్‌లో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

● పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 3:** మండల పరిధిలోని రాణాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం భూమిపూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాణాపూర్ గ్రామ ప్రజల చిరకాల కోరికైన ఈ అంతర్గత సీసీ రహదారి నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి



పనులు నిరంతరం కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కల్హేర్‌లో నూతన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభం: ఎస్ఐ రవి గౌడ్

● ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**కల్హేర్, 3.జూలై.ప్రజా జ్యోతి** కల్హేర్ మండల కేంద్రంలో పునరుద్ధరించిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు, పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో



నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. గతంలో కల్హేర్ పోలీస్ స్టేషన్ శిథిలావస్థకు చేరిన భవనంలో కొనసాగడంతో పోలీసు సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. స్థానికంగా ఖాళీగా ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని గుర్తించి, ప్రత్యేకంగా మరమ్మతులు చేపట్టి, అవసరమైన అన్ని మౌలిక వసతులతో పోలీస్ స్టేషన్‌కు అనుకూలంగా తీర్చిదిద్దినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐ వెంకట్ రెడ్డి, వివిధ మండలాల



సబ్‌ఇన్‌స్పెక్టర్లు, పోలీసు. ఏ. రవి గౌడ్. దుర్గరెడ్డి ఉన్నతాధికారులు, మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సినియర్ కాంగ్రెస్ బూరుగుల పోచయ్య. శ్రీనివాస్గౌడ్. గైని దేవిదాస్. కల్హేర్ సర్పంచ్ కోడి గంగారాం.. ఉపసర్పంచ్. మహేష్.. చినూరి భాస్కర్. ఎన్నం నర్సిమ్మారెడ్డి .వై.రవీందర్ రెడ్డి. ఎర్ర రవి. ఏ గోపాల్. మైనార్టీ నాయకుడు.సర్దార్. మల్లదొడ్డి తుకారాం కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూపల్లి తోకముడిచారు.. సీఎం లెక్కలకే, మంత్రి మాటలకే పొంతన లేదు

● మాజీ మంత్రి హరీష్ రావు
● అప్పుల లెక్కలపై కాంగ్రెస్‌లో సమన్వయ లోపం.. జూపల్లి లేఖతో కాంగ్రెస్ గుట్టు రట్టు
● వినాయకుడి సాక్షిగా మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుంది.. ప్రజలే చెబుతున్నారు
● సింగూరు ప్రాజెక్టు మరమ్మతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం: తీవ్ర అసంతృప్తి
● సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకపోతే బీఆర్ఎస్ పాదయాత్రలు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మంత్రుల అబద్ధాలను ఎండకట్టిన మాజీ మంత్రి హరీష్ రావు. శుక్రవారం సంగారెడ్డిలోని పిఎస్ఆర్ గార్డెన్స్ లో సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం, ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ...





జూపల్లి కృష్ణారావు మళ్లీ ప్రెస్ మీట్ పెట్టిండని, నిన్న వాళ్లు గోల్ కొడుదాం అనుకుంటే సెల్ఫ్ గోల్ అయిపోయిందన్నారు. అందుకే డ్యామేజ్ కంట్రోల్ మొదలు పెట్టారని అందులో కూడా పప్పులో కాలు వేసిరన్నారు. మొన్న సవాల్ విసిరి నిన్న తోక ముడిచి నాకు వాట్సాప్ లో ఒక ఉత్తరం పెట్టిండని తెలిపారు. పూటకో సవాలు.. రోజుకో అడ్రస్ లెక్క ఉంది జూపల్లి సంగతి. మొదలేమో తెలంగాణ భవన్ అన్నడు.. తర్వాత అమరవీరుల స్థూపం అన్నడు.. ఇప్పుడేమో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ అంటుండని విమర్శించారు. ముందు నన్ను, కేటీఆర్‌ను చర్చకు రమ్మన్నాడు.. ఇప్పుడు కేసీఆర్‌ను రావాలంటున్నారని. 2023 డిసెంబర్ నుండి 2026 జూన్ వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం కింద తెచ్చిన అప్పు రూ.1,86,087 కోట్లు అయితే.. ఆయన నాకు రాసిన ఉత్తరంలో రూ.1,77,058 కోట్లు అని చెప్పారని, మరి ఆ 10 వేల కోట్లు ఎక్కడికి పోయినయని ప్రశ్నించారు. మార్చి 18, 2026 నాడు అసెంబ్లీలో నేను గట్టిగా నిలదీస్తే రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మా ప్రభుత్వం 27 నెలల్లో చేసిన అప్పు రూ. 3,47,294 కోట్లు అని అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ఇందులో ఏది నిజం అని అన్నారు. 4 నెలల కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పింది నిజమా? మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పింది నిజమా? అంటే ఇప్పుడు రాజీనామా ఎవరు చేయాలి? పాలమూరు బిడ్డవైతే.. పౌరుషం ఉంటే, చీము నెత్తురు ఉంటే వెంటనే రాజీనామా చెయ్యి జూపల్లి అని డిమాండ్ చేశారు. మొత్తం మీ క్యాబినెట్ ను కూసోబెట్టి నిండు అసెంబ్లీలో బీఆర్ఎస్ చేసిన అప్పు 4 లక్షల కోట్లే అని నిరూపించిన, మీ అబద్ధాలను కడిగి పారేసిన అని గుర్తు చేశారు. ఇప్పుడేదో వచ్చి చర్చిద్దాం అంటున్నవ్, అప్పుడు నేను సవాల్ చేస్తే అసెంబ్లీలోనే తలలు కిందవేసుకోని సప్పుడు చేయలేదని సీనియర్ మంత్రి అంటూనే మీ క్యాబినెట్ ఎంత అప్పు చేసిందో తెల్వదా అని ప్రశ్నించారు. కాగ్ రిపోర్టు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 4.15 లక్షల కోట్లు అని అసెంబ్లీలో చెప్పింది. నేనూ చెప్పింది, కాగ్ చెప్పింది ఒక్కటే అన్నారు. అబద్ధాలు చెబుతూ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. జూపల్లి నేను అసెంబ్లీలో మాట్లాడిన వీడియో, రేవంత్ రెడ్డి మాట్లాడిన వీడియో, ఆర్బీఐ లెక్కలు మీకు వాట్సప్ లో పంపుతున్నా చదువుకో.. చీము నెత్తురు ఉంటే రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఆశీర్వాదంతో సదాశివపేట నియోజకవర్గానికి ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా నిధులు తీసుకువచ్చామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో మంజూరైన ఎస్డీఎఫ్ నిధులను కూడా వెనక్కి తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అదే విధంగా సంగమేశ్వర--బసవేశ్వర ప్రాజెక్టు ద్వారా నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును అటకెక్కించి సంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. ఏడు మండలాల ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. సంగమేశ్వర ప్రాజెక్టు గురించి, బసవేశ్వర ప్రాజెక్టు గురించి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒక్కరోజైనా మాట్లాడారా? జిల్లాకు చెందిన మంత్రి ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదు? మీ నియోజకవర్గాల్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు ఇస్తే, జిల్లాకు, రైతులకు ఉపయోగపడే సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వడం లేదన్నారు. తక్షణమే ఈ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, పాదయాత్రలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం వచ్చిన వెంటనే కేసీఆర్ తో మాట్లాడి రెండు రోజుల్లోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేవాళ్లం అని, కానీ ఇప్పుడు బీఆర్ఎస్ రోడ్డెక్కితే తప్ప ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికే రైతులకు రావాల్సిన సుమారు రెండు కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. జిల్లాకు రావాల్సిన ఆ నిధులు ఇప్పటికీ ఎందుకు విడుదల చేయలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలని, సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతు చేస్తాం అని చెప్పి ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. సింగూరు





ప్రాజెక్టు సంగారెడ్డి జిల్లాకే కాదు, హైదరాబాద్‌కు తాగునీరు అందించే కీలకమైన ప్రాజెక్టు, ఇప్పటికైనా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడు ఉన్న భూములనే లాక్కుంటోందన్నారు. ఒక్క సంగారెడ్డిలోనే 700 ఎకరాలు, రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కునే కుట్ర జరుగుతోందని, ఎకరం రూ. 3 కోట్లు ఉంటే రూ. 40 లక్షలు ఇస్తామని గిరిజనులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500, వృద్ధులకు రూ.4 వేలు పెన్షన్, ఫీజు రీయింబర్స్ మెంట్, పీఆర్సీ.. ఇలా ఏ ఒక్క హామీని రేవంత్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. మూసీ సుందరీకరణ పేరుతో హడావుడి చేస్తున్న ప్రభుత్వం మల్లన్నసాగర్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు, మూసీకి నీళ్లు వెళ్తున్నాయంటే అది కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషే అన్నారు. మల్లన్నసాగర్ హైదరాబాద్‌కు పెద్ద దిక్కుగా మారిందంటే అది కేసీఆర్ చలువే అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, శశిధర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమస్యలు పరిష్కారం
# కాకపోతే నేరుగా కలవండి: ఎస్పీ పారితోష్ పంకజ్

**కల్హే ర్ జూలై 3: ప్రజా. జ్యోతి** స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు లేదా ఇతర సమస్యలు పరిష్కారం కాకపోతే జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి తనను నేరుగా కలిసి ఫిర్యాదు చేయవచ్చని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ తెలిపారు. కల్హేర్ పోలీస్ స్టేషన్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని



సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు, పోలీసుల సమన్వయంతోనే నేరాల నియంత్రణతో పాటు ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడం సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, చట్టబద్ధంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు పక్కా భవనం ఏర్పాటు చేయాలి





**సిద్దిపేట అర్బన్, జూలై 3 (ప్రజాజ్యోతి):-** సిద్దిపేటలోని డబుల్ బెడ్ రూమ్ కెసిఆర్ నగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలకు పక్కా భవనం ఏర్పాటు చేయాలని సిపిఎం సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని పక్క భవనానికి నిధులు కేటాయించాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ పరిధిలో 2500 కుటుంబాలకు నీడను కల్పించినప్పటికీ ప్రభుత్వ పాఠశాలకు పక్కా భవనం నిర్మించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేక పక్కా భవనం కేటాయించకుండా కళ్ళు మండువాలకు పక్కా భవనాలు కేటాయించడం సిగ్గుచేటని అన్నారు. సంబంధిత అధికారులు కలెక్టర్ జోక్యం చేసుకొని పక్కా భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో కిటికీలు లేనటువంటి రూములలో వరదనీరు వచ్చి చేరుతుండడంతో పాటు తరగతి గదులు చీకటి గదులను తలపిస్తున్నాయని అన్నారు. పక్కనే ఉన్న డ్రైనేజీ తో దోమల బెడద పెరిగి విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అర్బన్ మండల కమిటీ సభ్యులు బాలమని, లక్ష్మి, రాజమణి, సంజీవ్, అభిషేక్ భాను తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ నాగన్న మృతి తీరని లోటు

**సిద్దిపేట అర్బన్, జూలై 3 (ప్రజాజ్యోతి):** సుమారు 50 సంవత్సరాలకు పైగా ప్రజా సమస్యలను పాటగా మలిచి ప్రాణంగా పాడిన అరుణోదయ నాగన్న మృతి సాంస్కృతిక కళా రంగానికి తీరని లోటు అని ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక కన్వీనర్ వంగాల సంతోష్ అన్నారు. శుక్రవారం ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు. భారత విప్లవోద్యమంలో సాంస్కృతిక సేవలో అరుణోదయ నాగన్న ముఖ్యపాత్ర పోషించాడు అని గుర్తు చేశారు. సంస్థ పేరే ఇంటి పేరుగా మార్చుకొని విప్లవ పాటను ఎంచుకొని తుది వరకు జీవనం సాగించారని అన్నారు. వ్యవస్థలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి తన పాటని ఆయుధంగా ఎంచుకున్న త్యాగాలతరం మాయమైపోయిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ విజృంభన నాయకులు రాకేష్, మణికంఠ, విష్ణు, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానరంగంలో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

• ఉపకులపతి దండ రాజిరెడ్డి





**ములుగు, జూలై 3 (ప్రజా జ్యోతి)** ఉద్యాన రంగంలో ఎంట్రప్రేన్యూర్షిప్ ప్రాధాన్యత,నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డా,దండ రాజిరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఉద్యాన విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఫర్ హార్టికల్చర్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్టికల్చర్ ఎంట్రప్రెన్యూర్షిప్ మరియు శ్రీ డెవలప్మెంట్ మూడు రోజులుగా సాగుతున్న వర్క్ షాప్ ముగింపు సమావేశంలో పాల్గొన్న డా,దండ రాజిరెడ్డి మాట్లాడుతూ ఉద్యాన రంగంలో ఎంట్రప్రేన్యూర్షిప్ ప్రాధాన్యత, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచన సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వ్యవసాయ ఉత్పత్తుల విలువ ఆధారిత ప్రాసెసింగ్ ద్వారా ఉద్యాన రంగం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు తెలంగాణను ఉద్యాన ఎంట్రప్రేన్యూర్షిప్ హబ్ గా నిలబెట్టడంలో కీలకమని,విశ్వవిద్యాలయం మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు.

**పీజీ పీహెచ్డీ విద్యార్థుల వినూత్న ప్రాజెక్టులు.**

పీజీ,పీహెచ్డీ విద్యార్థులు వ్యవసాయ,ఆహార ఔషధ రంగాల్లో వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారని, పండ్లను పొడిగా మార్చి పోషక విలువలు కోల్పోకుండా నిల్వచేసే"జూ జూ"పండ్ల పౌడర్ ప్రాజెక్టుకు ఆరోగ్యకరమైన ఆహారానికి బాటలు వేస్తుందన్నారు. ఆకులు, పూలరేకుల నుంచి మైక్రో గ్రీన్స్,తిన తగిన పూలను ఉత్పత్తి చేసే పద్ధతి నగరాల్లో పోషకాహారానికి ఉత్త మార్గం చూపిస్తుందని,ఉద్యాన వ్యర్థాలను న్యూట్రి సైకిల్ విధానంలో సౌందర్య సాధనాల తయారీకి ఉపయోగించే ప్రాజెక్టు పర్యావరణహితంగా నిలుస్తుందన్నారు.

**నల్లేరు మొక్కతో బూస్టేగ్స్ పౌడర్**

ఎముకల బలానికి ఉపయోగపడే నల్లేరు మొక్కతో బూస్టేగ్స్ పౌడర్,మాతృత్వ దశలో ఉన్న మహిళలకు ప్రత్యేక పోషకాహారాన్ని అందించే న్యూట్రి బాక్స్ "మమ్మా" ఫుడ్ డెలివరీ యాప్ ప్రాజెక్టులో ఆరోగ్య రంగంలో కీలకంగా మారనున్నాయన్నారు. పండ్లు,కూరగాయల నిల్వకాలం పెంచే ఎడిబుల్ కోటింగ్ టెక్నాలజీ,మల్టీ విటమిన్లతో కూడిన 'చేకుర మనీస్ లీఫ్ పౌడర్'వంటి ప్రాజెక్టులన్నీ స్థానిక వనరులను వినియోగించుకుంటూ, ఆరోగ్యం పోషకాహారం సుస్థిరత అనే మూడు అంశాలపై దృష్టి సారించడం విశేషం అన్నారు. ఈ వర్క్ షాప్ ను ×జూ=+ సహకారంతో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయ కన్సల్టెంట్ డా,వీరాంజనేయులు×జూ=+ అధినేత ప్రొఫెసర్ మురళీకృష్ణ, ప్రొఫెసర్ డా,సుచిత్ర, డా,సతీష్, పులి శ్రీనివాస్, సింధుజ, చంద్రశేఖర్, విద్యార్థులు, పరిశోధకులు, రైతులు పాల్గొన్నారు.

### కిష్టయ్య కుటుంబానికి రూ.50 వేల

## ఆర్థికసాయం అందజేసిన విద్యాశాఖ అధికారులు



**కొండపాక , జూలై 3 (ప్రజా జ్యోతి:):-** దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటెండర్గా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన మిద్దె కృష్ణమూర్తి (కిష్టయ్య) కుటుంబానికి విద్యాశాఖ అధికారులు రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు.కొండపాక మండల విద్యాశాఖ అధికారి , దుద్దెడ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు రజిని, ఉపాధ్యాయులు మృతుని చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.30,000తో పాటు దుద్దెడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సిబ్బంది స్వచ్ఛందంగా సమకూర్చిన రూ.20,000 కలిపి మొత్తం రూ.50,000ను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తప్పేట్ల యాదగిరి, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బైండ్ల కుల ధృవీకరణ పత్రం అందజేయడం హర్షణీయం

• బైండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బైండ్ల పరశురాములు



**తొగుట, జులై 03 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం బైండ్ల కులస్తులుగా ధ్రువీకరణ పత్రాలను అందజేయడం హర్షించదగ్గ విషయమని బైండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బైండ్ల పరశు రాములు, జిల్లా కోశాధికారి బైండ్ల రవీందర్, మండల అధ్యక్షులు బైండ్ల మురళి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తొగుట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్, డిప్యూటీ తహసిల్దార్ శ్రావణి లకు బైండ్ల సంఘం ఆధ్వర్యంలో పూల బొకే అందించి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాత, ముత్తాతల నుండి కుల వృత్తులను చేస్తూ జీవనం సాగిస్తున్న తమకు బైండ్ల కుల ధ్రువీకరణ పత్రం అందించడం గొప్ప విషయమన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి తమకు కులధృవీకరణ పత్రం కోసం అనేక దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. తమకు నూతన రిజర్వేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు కుల ధ్రువీకరణ పత్రం అందజేసిన ప్రభుత్వానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, సుధాకర్, యాదగిరి, రమేష్, రంజిత్, గణేష్, రామస్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## 100% రాయితీపై పత్తి విత్తనాలు



**కొండపాక, జూలై 3:( ప్రజా జ్యోతి ):** -రైతుల ఆదాయం పెంపు, పత్తి దిగుబడుల వృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ పథకం కింద రైతులకు 100 శాతం రాయితీపై పత్తి విత్తనాలను అందజేస్తోంది. అధిక సాంద్రత పత్తి సాగుకు అనుకూలమైన ప్రత్యేక రకాల విత్తనాలను ఈ పథకం ద్వారా పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ తెలిపారు..అధిక సాంద్రత పత్తి సాగు విధానంతో పంట కాలం తగ్గడంతో పాటు రెండో పంట సాగుకు అవకాశం ఉంటుందని, దిగుబడి పెరగడంతో పాటు కూలీల ఖర్చు తగ్గి రైతుల ఆదాయం పెరుగుతుందని వివరించారు. కొండపాక మండలానికి 200 ఎకరాలకు సరిపడా పత్తి విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసినట్లు తెలిపారు. ప్రతి రైతుకు ఒక ఎకరానికి ఆరు పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉచితంగా అందజేస్తామని, మహిళా రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామ ఆగ్రో రైతు సేవా కేంద్రంలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి డిక్లరేషన్పై సంతకం చేసి విత్తనాలను పొందాలని సూచించారు.

### పాములపర్తిలో ఘనంగా నాభిశిలా

## శ్రీ మహంకాళి ప్రతిష్టా మహోత్సవములు

• గ్రామ పురవీధుల గుండా జలాభిషేకాలు • ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖులు





**మర్కూక్ జులై 03(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో నాభిశిల దేవతా,శ్రీ మహంకాళి దివ్య ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం,అఖండ దీపస్థాపన, గ్రామ ప్రదక్షణ, గణపతి హోమం వేద పండితులు త్రిగుళ్ల సనాతన సారధి మంత్రోచ్ఛరణలతో ఘనంగా నిర్వహించారు. నాభిశిల, శ్రీ మహంకాళి దేవిని గ్రామంలో పురవీధుల గుండా ఊరేగిస్తూ గ్రామస్తులు మంగళారతులతో జలాభిషేకం నిర్వహించారు.





అనంతరం మంటపారాధన, స్థాపితా దేవతా హోమములు, జలాధివాసం ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపి పాండు గౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్, మాజీ నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హనుమంతరావు, మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్, గ్రామ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### నాభి శిల ( బొడ్రాయి ) విగ్రహ ప్రతిష్ఠ

## కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘు నందన్ రావు



**మర్కూక్ జులై 03(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో నాభి శిల ( బొడ్రాయి ) విగ్రహ ప్రతిష్ట ,గ్రామ దేవతల పండుగలు ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘు నందన్ రావుకు మర్కుక్ మండల బీజేపీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడితూ గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామస్థుల ఆధ్వర్యంలో నాభి శిల ( బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గ్రామ దేవతల పండుగలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఎంపీ రఘునందన్ రావు రావడం సంతోషంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక నాయకుడు

## కిష్టయ్యకు కమ్యూనిస్టు నేతల ఘన నివాళి



**కొండపాక , జూలై 3: (ప్రజా జ్యోతి ):** -కార్మిక ఉద్యమాలకు విశేష సేవలందించిన వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి, సీఐటీయూ మాజీ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణమూర్తి (కిష్టయ్య) అకాల మరణం కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కిష్టయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, వీఆర్ఏల హక్కులు, కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కిష్టయ్య ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించారని కొనియాడారు. వీఆర్ఏ వ్యవస్థ రద్దు అనంతరం విద్యాశాఖలో అటెండర్గా విధులు నిర్వహిస్తూ కార్మిక సేవలను కొనసాగించారని గుర్తు చేశారు. ప్రభుత్వం కిష్టయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాముని గోపాలస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్, సీఐటీయూ జిల్లా నాయకులు, సీపీఎం నాయకులు, వీఆర్ఏల సంఘం ప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్మికులు, హమాలీలు తదితరులు పాల్గొని కిష్టయ్యకు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మెడిసిటీ హాస్పిటల్ మెగా ఉచిత వైద్య శిబిరం

• సర్పంచ్ మచ్చమర్రి అనురాధ రమేష్



**దౌల్తాబాద్, జూలై 03 ( ప్రజాజ్యోతి)** మెడిసిటీ హాస్పిటల్ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ ముత్యమరే అనురాధా రమేష్. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరంలో బీ.పి, షుగర్ పరీక్షలు కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు,గొంతు, వరీబిజము, బీజకుట్టు, గడ్డలు, కణతులు, థైరాయిడ్ గడ్డలు,గర్భసంచి సంబంధిత సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్, చర్మ సమస్యలు, మోకాళ్ల నొప్పులు,నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి వద్దని పన్నులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి 28 మంది వివిధ రకాల సర్జరీలు చేసేందుకు హాస్పిటల్ కి రిఫర్ చేశారు. ఈ ఈ సర్జరీలు ఉచితంగా చేసి మళ్లీ గ్రామానికి చేర్చే బాధ్యతలు భార్య తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ గ్రామపాలక వర్గం నాయకులు పవన్ కళ్యాణ్, గ్రామ ప్రజలు మరియు సిబ్బందితో పాటు డాక్టర్లు సనవర్,ప్రభాస, ఆర్తీ, ఆశ్రిత్ మార్కెటింగ్ ఇంచార్జులు వెంకటాద్రి ,రాకేష్, రాఘవేంద్ర ఫార్మసి ఝాన్సీ, రోజా తదితరులు పాల్గొన్నారు.



## నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకుందాం

• సర్పంచ్ రజిత పరుశురాం



**గజ్వేల్ జూలై 03 (ప్రజా జ్యోతి):** పచ్చని తీగుల్ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని స్థానిక సర్పంచ్ రజిత పరుశురాం అన్నారు.శుక్రవారం మండలంలోని తీగుల్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలోని మొక్కలు నాటారు. సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు.పచ్చని తీగుల్ లక్ష్యంగా మనమందరం కలిసికట్టుగా గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.వన మహోత్సవంలో గ్రామంలో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ పేర్లపై మొక్కలు నాటాలని సూచించారు.అనంతరం మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ మాజీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,సీసీ పుష్పలత, వివో ఏలు కల్పన రేణుక ఫీల్డ్ అసిస్టెంట్ పార్వతి, కార్యదర్శి నరేష్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశం, రాజు, అశోక్, నిరజ కరుణాకర్, లక్ష్మి నర్సింహులు, ఆంజనేయులు, శ్రీరామ్ రెడ్డి, అశ్విని కరుణాకర్ రెడ్డి, పద్మ సత్తయ్య, నాయకులు అశోక్, ఎల్లారెడ్డి, భూమయ్య, మహేందర్ రెడ్డి, నర్సయ్య, లచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే చేసే అధికారులకు సహకరించాలి

• తాసిల్దార్ చంద్రశేఖర రావు



**దౌల్తాబాద్, జూలై 03 (ప్రజా జ్యోతి)** ఓటర్ల సమగ్ర సర్వే కు వచ్చే అధికారులకు సహకరించాలని తాసిల్దార్ చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ వోలు, సూపర్వైజర్లు, జిపిఓలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల సమగ్ర సర్వే కార్యక్రమానికి వచ్చే అధికారులకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో ఇలాంటి తప్పులు జరగకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి నమోదుత ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారంలను అందజేసి ఓటర్ల వివరాలను ఎలా ఎన్యుమరేషన్ ఫారంలో పూరించాలో సమగ్రంగా వివరించారు బిఎల్వోలతోపాటు పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సర్పంచులు, రాజకీయ పార్టీ నాయకులు ఏజెంట్లు బిఎల్ఎ లు కూడా ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో మిస్ కాకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సక్రమంగా నిర్వహించాలి

తహశీల్దార్ షాహిద బేగం





**బషీరాబాద్ జులై 03 ప్రజా జ్యోతి :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని తప్పులు లేకుండా సక్రమంగా నిర్వహించాలని బషీరాబాద్ తహశీల్దార్ షాహిదబేగం సూచించారు. శుక్రవారం బషీరాబాద్ మండలం ఎక్మాయి, మైల్వార్, మాసాన్ పల్లి గ్రామంలో పిఎస్ నెంబర్ 238, 242సందర్శించి బిఎల్ఓల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ఇంటింటి సర్వేను నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పనిచేయాలని అన్నారు ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులు వెంటనే పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని బిఎల్ ఓ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగార్జున్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది రాజు, బిఎల్వోలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి పీఏసీఎస్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారం

– రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలి

– నూతన కమిటీకి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు





**పరిగి, జూలై 03 (ప్రజా జ్యోతి) :** పరిగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గం శుక్రవారం బాధ్యతలు స్వీకరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ఐఆర్) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి హాజరై నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్‌గా సిద్ధాంతి పార్థసారథి పంతులు ప్రమాణ స్వీకారం చేయగా, వైస్ చైర్మన్‌గా బి. రాజపుల రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గం రైతులకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తూ, సహకార సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ బలోపేతం అలాగే సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. పరిగి పీఏసీఎస్ నాన్–అఫీషియల్ పర్సన్–ఇన్–చార్జ్ (పీఐసీ) కమిటీలో డైరెక్టర్లుగా చిన్న నర్సింలు, నాగవర్ధన్, జనార్ధన్, రమేష్ రెడ్డి, రహీం పటేల్, డి. దివ్య, సత్యనారాయణ రెడ్డి, మల్లేష్, హరిశ్చంద్ర నాయక్, కవలి జలమ్మ, వెంకటయ్యలను ప్రతిపాదించారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులకు ప్రాధాన్యం కల్పిస్తూ కమిటీని రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. సహకార సంఘం అభివృద్ధి, రైతులకు నాణ్యమైన సేవలందించడం, పారదర్శక పాలనను అమలు చేయడం లక్ష్యంగా నూతన కమిటీ పనిచేస్తుందని అన్నారు.

## సర్ ప్రక్రియలో ఓటర్లు అందరూ భాగస్వామ్యం అవ్వాలి

– మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి

– అక్రమ ఓట్లను తొలగించే ప్రక్రియ "సర్"

– ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణింద్ర





**ఉప్పల్, జులై 3, (ప్రజా జ్యోతి) :** భారత ప్రభుత్వం తలపెట్టిన "సర్"ప్రక్రియలో భాగంగా శుక్రవారం ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫణేంద్ర ఆధ్వర్యంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఉప్పల్ డివిజన్ లోని పలు బూత్‌లు పర్యటించడం జరిగింది, శిల్పారెడ్డి బిఎల్ఓలతో మాట్లాడుతూ సర్ ప్రక్రియ సక్రమంగా జరగాలని ఓటర్ తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని ప్రతి ఒక్క ఓటర్ కు ఎన్యూమరేషన్ ఫారం అందేలా చూడాలని అన్నారు ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్ లో ఇప్పటికే చాల మంది ఓటర్లు షిఫ్టింగ్ పెటుకుంటున్నారని కొని ఏరియా లలో ఒకో ఇంటి మీద 30–50 ఓట్లు ఉన్నాయని కొన్ని ఏరియాలలో మనుషులు ఉన్న ఓట్లు లేవని వీటన్నింటినీ క్షుణంగా పరిశీలించి పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తన ఓటును కోల్పోకుండా చూసుకొని సర్ ప్రక్రియలో భాగమవ్వాలని కోరారు.

## ఈసీ వాగు నుండి అక్రమంగా మల్కారం సర్పంచ్ ఇసుక తరలింపు

– సర్పంచ్‌పై శంషాబాద్ తహసిల్దార్ పోలీసులకు పిర్యాదు

– సర్పంచ్ బిక్షపతి రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**రాజేంద్రనగర్, జూలై 03 (ప్రజా జ్యోతి) :** ఎలాంటి అనుమతులు లేకుండా ఈసీ వాగులో నుంచి అక్రమంగా ఇసుక తరలించి డంపు చేసిన ఘటనలో మల్కారం గ్రామ సర్పంచ్ కొత్త బిక్షపతి రెడ్డిపై శంషాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామపంచాయతి పరిధిలోని ఈసీ వాగు నుండి మల్కారం గ్రామ సర్పంచ్ కొత్త బిక్షపతి రెడ్డి అక్రమంగా ఇసుకను తరలించి మల్కారం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 6, 7 లోని భూమిలో పెద్ద ఎత్తున అక్రమంగా డంపు చేశాడని శంషాబాద్ తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్ఐఆర్-2026 డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

• ఎన్నికల నమోదు అధికారి • ప్రతి బిఎల్ఓలు రోజుకు 20 ఇళ్లు, 120 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తి చేయాలని ఆదేశం • పరిగి నియోజకవర్గంలో ప్రత్యేక సమీక్ష







**పరిగి, జూలై 03 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)లో భాగంగా 54–పరిగి శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎన్నికల నమోదు అధికారి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) వీడియో కాన్ఫరెన్స్ ఆదేశాలు తోపాటు వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మార్గదర్శకాల మేరకు అన్ని బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఒలు) తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి విధులు నిర్వహించాలని ఆదేశించారు.

జూన్ 30 నుంచి జూలై 22 వరకు నిర్వహించే డిజిటైజేషన్ ప్రక్రియలో ప్రతి బిఎల్ఒ రోజుకు కనీసం 20 ఇళ్లను సందర్శించి, సుమారు 120 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రతి ఇంటి వద్ద 30 నుంచి 45 నిమిషాల వరకు సమయం కేటాయించి, ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలపై రంగు ఫోటో, ఓటరు లేదా కుటుంబ సభ్యుల సంతకం, కుటుంబ సంబంధాల మ్యాపింగ్, ప్రస్తుత వివరాల నమోదు వంటి అంశాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు. కొత్త ఓటర్లకు ఫారం–6, చిరునామా మార్పు లేదా స్థాన మార్పు జరిగిన వారికి ఫారం–8, అవసరమైన డిక్లరేషన్ ఫారాలు మరియు ఆధార్, విద్యార్హత, చిరునామా ధ్రువీకరణ పత్రాలు సేకరించాలని సూచించారు. అదేవిధంగా, గైర్హాజరు, మరణించిన, స్థాన మార్పు చెందిన, డూప్లికేట్ లేదా గుర్తించలేని ఓటర్ల (ఏఎస్డి) వివరాలను నిర్ధారించి సంబంధిత ఆధారాలు సేకరించాలని ఆదేశించారు. అన్ని వివరాల పరిశీలన అనంతరం ఇంటి వద్ద "ఎన్యూమరేషన్ కంప్లీటెడ్" స్టిక్కర్ అతికించి, బిఎల్ఒ యాప్‌లో ఆన్‌లైన్ డిజిటైజేషన్ పూర్తి చేయాలని పేర్కొన్నారు. విధులు నిర్వర్తించే సమయంలో బిఎల్ఒలు తప్పనిసరిగా టీ–షర్ట్, క్యాప్, ఐడీ కార్డు ధరించాలని, గ్రామపంచాయతీ కేంద్రాల వద్ద కాకుండా ఇంటింటి సర్వే (హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్) ద్వారానే ప్రక్రియను నిర్వహించాలని స్పష్టం చేశారు. రోజువారీ ప్రగతిని సమీక్షిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని ఎన్నికల అధికారులు సూచించారు. ఈ సమీక్ష లో డీటీ అనిల్‌బాబు, విజయేందర్, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యా పటిష్టతకు ఉపాధ్యాయులు కృషి చేయాలి





ఎంఈఓ ఎం.అంజయ్య

**పరిగి, జూలై 03 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి (ఎంఈఓ) ఎం. అంజయ్య శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని పరిగి పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ నెం.1 పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యా పటిష్టతకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు, లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మండల విద్యాభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు కృషి చేయాలని తెలిపారు. నూతనంగా పాఠశాలల్లో చేరే విద్యార్థుల వివరాలను ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన సమాచారాన్ని మొబైల్ యాప్‌లు, స్ప్రెడ్‌షీట్‌లలో ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాలు, తరగతి గదుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెట్లు, పొదలు, చెత్తాచెదారం లేకుండా పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అమలు చేయాలని, విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. భోజన నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి తరగతి గదిలో ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణంలో బోధన నిర్వహిస్తూ విద్యార్థుల విద్యా ప్రగతికి తోడ్పడాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ అందించి విద్యా ఎదుగుదలకు కృషి చేయాలని ఎంఈఓ ఎం.అంజయ్య సూచించారు. సమావేశంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో చాయి బిస్కెట్లకు రూ 7లక్షల 50 వేలు ఖర్చు



• ఓ నిరుపేద రైతు పశువులపాక కోసం తీసేయాలని రాద్ధాంతం
• కక్షపూరిత పాలన చేస్తున్నారు
• మంచినీటి కోసం రెండు కోట్ల 50 లక్షలు ఖర్చు
• బిఆర్ఎస్ కౌన్సిలర్ల పైన కక్షపూరిత రాజకీయం
• విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు

**తాండూర్ జులై 3 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ సమావేశాలలో చాయి బిస్కెట్ల కోసం రూ 7లక్షల 50 వేలు ఖర్చు చేసినట్లు ఎజెండలో పొందుపర్చారని బి ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింలు ఆరోపించారు. మున్సిపల్ సాధరణ సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాండూర్ మున్సిపల్ అభివృద్ధి చేయడం కంటే దోచుకోవడమే లక్ష్యంగా పాలనా కొనసాగిస్తున్నారని చెప్పారు. గత ఆరు నెలలుగా తాండూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో మంచినీటి సమస్య. పరిష్కారం కోసం రెండు కోట్ల 80 లక్షలు ఖర్చు చేశారని చెప్పారు. అయినా కూడా ప్రజల దాహార్తిని తీర్చలేకపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ప్రత్యేక అధికారుల పాలనలో మంచినీటి సమస్య తీర్చడం కోసం నూతన బోర్లు వేయించామని ఆరువై లక్షల నిధులు ఖర్చు చేసినట్లు చూపించారని చెప్పారు. వార్డు నెంబర్ తొమ్మిదిలో కావాలని కక్షపూరితంగా ఓ రైతు చిన్నపాటి పశువుల పాక నిర్మించుకుంటే తొలగించాలని అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా ఆ వార్డులోని ప్రజలు ఇండ్ల ముందల కొద్దిపాటి మెట్లు ఏర్పాటు చేసుకున్న తొలగించాలని అధికారులు నోటీసులు చారి చేస్తున్నారని చెప్పారు. ఇలా చూస్తూ పోతే మున్సిపల్ పరిధిలో ఎన్ని అక్రమాలు ఉన్నాయి. ఎవరు కార్చేసుకుంటున్నారు అనేది పక్కకు పెట్టి పేదవారిపైనా ప్రతాపం చూపిస్తున్నారని చెప్పారు. మేమంతా అభివృద్ధి కోసం సహకరించాలి అనుకున్న మాపైన కక్షపూరితమైన రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ కౌన్సిలర్లపై ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రూప పాటిల్, నవీన సంతోష్ గౌడ్, పటేల్ సుప్రీత, సురేష్ నాయక్, ఇర్షాద్, అనిల్, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తాండూరు జులై 3 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ,ఎంఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు జిన్ గుర్తి నర్సింలు మాదిగ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగల జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ,యాలాల్ మండలం అధ్యక్షుడు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అనిల్ మాదిగ, సురేష్ మాదిగ మహేందర్ మాదిగ,ఆనంద్ మాదిగ, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే శంకరన్నతోనే సిడి తాండ అభివృద్ధి

– సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహన్

– సిసి రోడ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ గబ్రు చౌహన్, పాలకవర్గం

– టీజేఐసీ నిధుల నుండి రూ. 12 లక్షలు మంజూరు





**కొత్తూర్ జులై 03 (ప్రజా జ్యోతి) :** ఎమ్మెల్యే శంకరన్నతోనే సిడి తాండ అభివృద్ధి సాధ్యమని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహన్ అన్నారు. శుక్రవారం నందిగామ మండలంలోని సిడి తాండలో టీజేఐసీ నిధుల నుండి రూ.12 లక్షలతో సీసీ రోడ్డు పనులను పాలకవర్గంతో కలిసి సర్పంచ్ గబ్రు చౌహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..


ఎమ్మెల్యే శంకర్ అన్న తోనే షాద్నగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. గతంలో కంటే శంకరన్న హయాంలోని సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీలు సుందరంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవీందర్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్ రూప్సింగ్ నాయక్,నందిగామ మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను నాయక్,వార్డు సభ్యులు బుజ్జి శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్,మేగవత్ నాగేష్ నాయక్,పత్తి శ్రీను నాయక్,తాండ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



శ్రీ కాటంరాజు, వానదేవతల ఆశీస్సులతో

## ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలి

◆ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ◆ బండ్లగూడ జాగీర్‌లో వైభవంగా శ్రీ వానదేవత సహిత కాటంరాజు విగ్రహ ప్రతిష్ఠోత్సవం ◆ పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్, జూలై 03 (ప్రజా జ్యోతి) :** శ్రీ కాటంరాజు, వానదేవతల ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వానదేవత సహిత కాటంరాజు స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్‌లో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి మరియు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనంతరం భక్తులను మరియు గౌడ సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు అందించడంలో బండ్లగూడ జాగీర్ గౌడ సంఘం చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ కాటంరాజు, వానదేవతల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. గౌడ సామాజిక వర్గ అభివృద్ధికి, వారి సంక్షేమానికి తన వంతు సహకారం మరియు ప్రభుత్వ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు, బండ్లగూడ జాగీర్ గౌడ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపెక్స్ నేషనల్ స్పెల్ బీ 2025-26







– ఆవే మరియా పాఠశాల విద్యార్థుల జయకేతనం

– 24 అవార్డులతో మెరిసిన ప్రతిభ

**ఉప్పల్,జూలై 3,(ప్రజా జ్యోతి) :** ఉప్పల్ మండలం రామంతాపూర్ (సీబీఎస్ఈ) ఆవే మరియా పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక 'ఏపెక్స్ నేషనల్ స్పెల్ బీ 2025–26' పోటీలలో అద్భుతమైన విజయాన్ని సాధించి పాఠశాల కీర్తిని చాటారు. అసాధారణమైన పదజాల నైపుణ్యాలను, భాషా ఖచ్చితత్వాన్ని ప్రదర్శిస్తూ ఈ పోటీల్లో విద్యార్థులు మొత్తం 24 ప్రతిష్టాత్మక అవార్డులను కైవసం చేసుకుని చారిత్రాత్మక రికార్డు సృష్టించారు. ఈ పోటీలలో రాష్ట్ర స్థాయి విభాగంలో 29,047 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో రామంతాపూర్ ఆవే మరియా పాఠశాల నుండి 13 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అలాగే, జాతీయ స్థాయి విభాగంలో 42,705 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో కూడా ఆవే మరియా పాఠశాల నుండి 13 మంది విద్యార్థులు విజేతలుగా నిలవడం విశేషం. దేశంలోని వేలాది మంది స్పెల్లర్లతో పోటీపడి ఆవే మరియా విద్యార్థులు ఈ అగ్ర స్థానాలను దక్కించుకోవడంలో వారి అధునాతన ధ్వని శాస్త్ర జ్ఞానం ఒత్తిడిని అధిగమించే నైపుణ్యం కీలకపాత్ర పోషించాయి. విద్యార్థుల ఈ విజయానికి క్రమబద్ధమైన వారి సాధన మాక్ స్పెల్లింగ్ బీలు ప్రధాన కారణమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ముఖ్యంగా పాఠశాల ఇంగ్లీష్ విభాగం అందించిన వ్యూహాత్మక శిక్షణ నిరంతర మార్గదర్శకత్వం విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని పెంచాయి. ఈ అద్వితీయ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కె.జయ ప్రతాప్ హర్షం వ్యక్తం చేశారు. డిజిటల్ యుగంలో కేవలం అక్షరాలను దిద్దడమే కాకుండా పదాల వెనుక ఉన్న అంతరార్థాన్ని వాటిలోని అంతర్లీన శక్తిని అర్థం చేసుకోవడమే నిజమైన మేధస్సు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన ఈ ఘనత కేవలం ఒక అవార్డు మాత్రమే కాదని, అది వారి అంకితభావానికి విశ్లేషణాత్మక ఆలోచనలకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. ఆవిష్కరణల వైపు అడుగులు వేస్తూ, భాషా నైపుణ్యాన్ని ఆయుధంగా మలుచుకుని విద్యార్థులు సృష్టించిన ఈ విజయం, పాఠశాల విద్యా ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికిందని ఆయన అభిప్రాయపడ్డారు. యాజమాన్యం సిబ్బంది సమష్టి కృషితో, విద్యార్థుల అంకితభావంతో సాధించిన ఈ విజయ పర్వం పాఠశాల ప్రాంగణంలో నూతన ఉత్తేజాన్ని నింపింది.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం,

ఎండపల్లి, జులై 03,ప్రజా జ్యోతి
నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని రాజారాంపల్లి సెక్షన్ ఏఈ సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు మండలంలో శనివారం గుళ్ళకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని, విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని గుళ్ళకోట,చర్లపల్లి, కొండాపూర్ గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని వారు కోరారు,



## స్వచ్ఛభారత్ మిషన్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఎంపీడీవో రామకృష్ణ

(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 3)
కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్ 2 లో భాగంగా ఇంటింటి చెత్త సేకరణ , నాలుగు రకాల చెత్త వేరు చేయడం గురించి ఎం పీ డీ వో ఓదెల రామకృష్ణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన జబ్బులు మన దరికి రావని చెత్తను నాలుగు రకాలుగా విభజించి తడి చెత్త పొడి చెత్త సానిటరీ వ్యర్థం ప్రత్యేక జాగ్రత్త వ్యర్థం వంటి విషయాల గురించి చర్చించారు అలాగే ఈ నాలుగు రకాల వ్యర్థాలను ఎవరైతే వేరు చేస్తారో వారికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని అన్నారు. తదనంతరం కొత్తగా అమలైన సిసి రోడ్ల పనులను



ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్నేని లత రమేష్, ఉప సర్పంచ్ జంగస్వామి, పంచాయతీ కార్యదర్శి సరిత ,వార్డు సభ్యులు తర్ర సునీత, రామగిరి శ్రీధర్, చిట్నేని శైలజ, సంకె ప్రవంతి, గజం గంగాధర్, చిట్నేని జగన్, వనతడుపుల పెద్దిరాజు, గ్రామస్థాయి అధికారులు, మహిళా సంఘాలు, స్వచ్ఛ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము చక్రాల ట్రాక్టర్లు రోడ్డెక్కితే కేసులు

కథలాపూర్, జూలై 3(ప్రజాజ్యోతి):
రోడ్లపై దమ్ము చక్రాల ట్రాక్టర్ నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ రవికిరణ్ హెచ్చరించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభమైన నేపథ్యంలో కేజ్‌వీల్ ట్రాక్టర్‌ను రోడ్లపై నడిపితే బీటీ, సీసీ రోడ్లు ధ్వంసమవుతాయని తెలిపారు. టైర్లతో పొలాల వద్దకు వెళ్లి అక్కడే దమ్ము చక్రాలు అమర్చుకోవాలని, లేకపోతే రబ్బరు తొడుగుతో రోడ్లపైకి రావాలని సూచించారు. దమ్ము చక్రాలతో రోడ్లపైకి రావడం వల్ల కోట్లాది రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న రోడ్లు గాడులు పడుతూ మార్జిన్లు దెబ్బతింటూ గోతులు ఏర్పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. మైనర్లను డ్రైవర్లుగా నియమించుకోవద్దని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, నిబంధనలు పాటించని యజమానులపై చర్యలు తప్పవని తెలిపారు. ఎవరైనా రోడ్లపై కేజ్‌వీల్‌తో ట్రాక్టర్లు నడిపిస్తే ఫొటో తీసి పంపించాలని కోరారు.




## ఖిలావనపర్తిలో వనమహోత్సవం

### మొక్కలు నాటిన సర్పంచ్ కనకయ్య

ధర్మారం, జూలై 3 (ప్రజా జ్యోతి):
వనమహోత్సవం సందర్భంగా శుక్రవారం ధర్మారం మండలం ఖిలావన పర్తి గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటే



కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మోతె కనకయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడుకోవడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య–వెంకటస్వామి, వార్డు సభ్యులు తోడేటి సాగర్,ఫీల్డ్ అసిస్టెంట్ కాశిపాక రాజయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నంది మేడారంలో రైతు సదస్సు..

### రైతుల సంక్షేమమే లక్ష్యమన్న చైర్మన్ బలరాం రెడ్డి

ధర్మారం,జూలై3(ప్రజా జ్యోతి):
సహకార వారోత్సవాలను పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం "పీఏసీఎస్ చౌపాల్/రైతు సదస్సు" కార్యక్రమాన్ని సంఘం చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే సహకార సంఘం ప్రధాన ధ్యేయమని అన్నారు.సహకార సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై అందజేస్తున్నామని,పంట రుణాలను సకాలంలో మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకార సంఘాల కంప్యూటరీకరణతో పాటు వివిధ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురాగా,పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు.ఈ కార్యక్రమంలో నంది మేడారం పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు,సొసైటీ సెక్రటరీ, సిబ్బంది,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సీఎస్‌సీ కేంద్రాల్లో రాష్ట్ర పథకాలు అందుబాటులోకి తేవాలి.

జగిత్యాల, జూలై 3 (ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) డిజిటల్ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ సీఎస్‌సీ వీఎల్ఈ డిజిటల్ సేవా సొసైటీ ప్రతినిధులు ధర్మపురి అరవింద్ కు వినతిపత్రం సమర్పించారు.
జగిత్యాల జిల్లాలో నిర్వహించిన 'దిశ' కార్యక్రమానికి హాజరైన ఎంపీ అరవింద్‌ను శుక్రవారం కలిసి సొసైటీ ప్రతినిధులు తమ సమస్యలు, సూచనలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 13 వేలకుపైగా సీఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందిస్తున్నాయని తెలిపారు. గత 11 ఏళ్లుగా సీఎస్‌సీ కేంద్రాల ద్వారా జాతీయ డిజిటల్ అక్షరాస్యత మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్, ఆయుష్మాన్ భారత్–రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆధార్ నవీకరణ, ఈ–శ్రమ్, ప్రధానమంత్రి విశ్వకర్మ, కిసాన్ మాన్‌ధన్, డిజిపే, పంటల బీమా, పోషణ ట్రాకర్, టెలి లా, పశు వైద్య, ఆరోగ్య సేవలు, జాతీయ పెన్షన్ వ్యవస్థ వంటి అనేక కేంద్ర ప్రభుత్వ సేవలను విజయవంతంగా అందిస్తున్నామని వివరించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సీఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాల్లో అందుబాటులో లేకపోవడం వల్ల గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల దరఖాస్తు ప్రక్రియను సీఎస్‌సీ వ్యవస్థలో అనుసంధానం చేస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత సులభంగా సేవలు అందుతాయని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న తరహాలోనే రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజా సేవలను కూడా సీఎస్‌సీ కేంద్రాల ద్వారా అందించే అవకాశం కల్పించాలని సొసైటీ ప్రతినిధులు ఎంపీ అరవింద్‌ను కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ వీఎల్ఈ నిర్వాహకులు గణేష్, రఘుపతి రెడ్డి, మనోహర్, సురేష్, స్వామి, మల్లేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ హితమైన జూట్ బ్యాగులను వినియోగించాలి

### - లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్

రాయికల్, జూలై 03 (ప్రజా జ్యోతి)
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు పర్యావరణ హితమైన జూట్ బ్యాగులను వినియోగించాలని రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద 200 జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసం ప్రసాద్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, ప్రతి ఒక్కరూ జూట్ బ్యాగుల వంటి ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు.
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కాటిపెల్లి రామ్‌రెడ్డి, కటకం కళ్యాణ్, బొమ్మకంటి నవీన్, ఆడెపు రాంప్రసాద్, గోపాల్, వాసం రాజేందర్, పులి రమేష్, సత్యనారాయణ, అశోక్, పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, యువకులు అనుమండ్ల తేజ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఇంటింటి సర్వేలు ముమ్మరం చేయాలి

### : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పవిత్ర

పెద్దపల్లి ప్రతినిధి జులై 3 ప్రజా జ్యోతి;
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వేలు నిర్వహించి జ్వర బాధితులను గుర్తించి రక్త నమూనాలు సేకరించి సకాలంలో పరీక్షలు, చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పవిత్ర సూచించారు.
పెద్దపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పవిత్ర అధ్యక్షతన ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌లకు పంపించాలని, పరీక్షల ఫలితాల ఆధారంగా స్థానిక వైద్యాధికారుల ద్వారా వెంటనే చికిత్స అందించాలని సూచించారు. దోమల నివారణకు నిల్వ నీటిని తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, కిటికీలు, తలుపులకు జాలీలు అమర్చడం, రాత్రిపూట దోమతెరలు వినియోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే సంక్రమిత, అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు నిరంతరం ఆరోగ్య విద్య అందించాలని సూచించారు.
డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ ఈగలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు పరిశుభ్రత పాటించడం అత్యంత ముఖ్యమన్నారు. ఆరుబయట మలమూత్ర విసర్జన చేయకుండా మరుగుదొడ్లను వినియోగించాలని, కలుషిత నీరు, ఆహారం తీసుకోకూడదని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని, భోజనం ముందు, మలవిసర్జన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ క్షయవ్యాధిపై ప్రత్యేక అవగాహన కల్పించి అర్హులైన వారికి పరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.
ఈ సమావేశంలో నరేష్, ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టు దిట్టంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- నిబంధనలు పాటించని

### హోటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు

పెద్దపల్లి ప్రతినిధి, జూలై–03 ప్రజా జ్యోతి;
జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పరిశుభ్రత, వడ్డింపు వంటి అన్ని అంశాల్లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లలో పనిచేసే సిబ్బందికి ఆహార భద్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, వినియోగదారుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసి, అవసరమైన లోపాలను సరిదిద్దిన అనంతరం మాత్రమే తిరిగి నిర్వహణకు అనుమతులు ఇస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. మే 29న మంథని మార్కెట్ ప్రాంతంలోని శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్, జూన్ 13న గోదావరిఖనిలోని డెస్టినేషన్ రెస్టారెంట్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో అపరిశుభ్రత, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి ఆయా రెస్టారెంట్లను తాత్కాలికంగా మూసివేసినట్లు తెలిపారు. తదనంతరం ఆయా సంస్థల నిర్వాహకులు పరిశుభ్రత, ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన మార్పులు చేపట్టడంతో, ఫుడ్ సేఫ్టీ అధికారుల పునఃపరిశీలన అనంతరం శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్‌కు జూన్ 4న, డెస్టినేషన్ రెస్టారెంట్‌కు జూన్ 30న తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ఎక్కడైనా అపరిశుభ్రత లేదా నిబంధనల ఉల్లంఘన గుర్తించిన వెంటనే సంబంధిత సంస్థలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. హోటల్, రెస్టారెంట్ నిర్వాహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన లో పేర్కొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

..దోమల నివారణే డెంగ్యూ, మలేరియాకు ప్రధాన ఆయుధం

..ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి

: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 3 ప్రజాజ్యోతి:
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి తగిన నివారణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ప్రజాజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడిన ఆమె ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వర్షాలు కురిసే సమయంలో దోమలు వేగంగా వృద్ధి చెందుతాయని, వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ వ్యాధులను నివారించడానికి ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో ఉన్న పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు, డబ్బాలు, కూలర్లు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా తరచూ పరిశీలించాలని చెప్పారు. ప్రతి శుక్రవారం ★'డ్రై డే'★గా పాటిస్తూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను పూర్తిగా తొలగించాలని, దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించడం ద్వారా సీజనల్ వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తప్పనిసరిగా వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, కాచి వడబోసిన లేదా శుద్ధి చేసిన తాగునీటినే వినియోగించాలని సూచించారు. ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బయట లభించే అపరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవడం నివారించాలని చెప్పారు. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే స్వీయ చికిత్సకు పాల్పడకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని డాక్టర్ పవిత్ర సూచించారు. ముందస్తు నిర్ధారణ, సకాలంలో చికిత్స తీసుకుంటే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అదుపు చేయవచ్చని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా ఆరోగ్య శాఖకు సహకరించి పరిశుభ్రతను జీవనశైలిలో భాగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దీంతో వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ వై. పవిత్ర పేర్కొన్నారు.




## ఘనంగా మెకానిక్‌ల ఆవిర్భావ దినోత్సవం

ఇల్లంతకుంట జూలై 3(ప్రజజ్యోతి)
మెకానిక్‌ల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కొండ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సంఘ సభ్యులతో కలిసి సంఘ జెండాను



ఎగురవేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతు మెకానిక్ వృత్తి గౌరవం, ఐక్యత, సేవా భావం, కార్మికుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు నల్ల శ్రీనివాస్,మల్లేశం, స్వామి, ప్రసాద్,జయంత్, మహేష్, కుమార్,, యువ మెకానిక్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అనంతారం గ్రామంలో పశువులకు లంపి స్కిన్ వైరస్ టీకాలు

ఇల్లంతకుంట జూలై 3(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామ రైతుల పశుసంపదను రక్షించే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో లంపీ స్కిన్ వైరస్ నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ గ్రామ రైతుల పశుసంపద కాపాడడమే ముఖ్యమని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామంలోని ఆవులు, లేగదూడలకు ఉచితంగా లంపీ వైరస్ నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతుల ఆర్థికాభివృద్ధి ఎంతో ముఖ్యమని, ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పశువులకు టీకాలు వేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ పూర్ణచంద్రిక, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు చిట్టి వెంకట రాజిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు



## మందాటి బల్లెలం మౌనిక నూతన గృహ ప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, జులై 3 ( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో భాగంగా మందాటి బల్లెలం మౌనిక నూతన ఇంటిని శుక్రవారం రోజు ప్రారంభించారు.
ఈ కార్యక్రమానికి ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తనుగు విజయ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు నరేష్, భాను, గూడూరు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు చాకలి బాబు, వార్డు సభ్యుడు కాసులవాడ శ్రీను, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోవర్ధన్, నాయకులు రాకేష్, సాయి, మందాటి రాజు తదితరులు పాల్గొని మౌనిక కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా కోనేరుపల్లి

చొప్పదండి, జూలై 3 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యం తో సర్పంచ్ వేణుగోపాలరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పలు కార్యక్రమాలు చేపట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ నిషేధిత గ్రామంగా ప్రకటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి శ్రీ దీపిక హాస్పిటల్ చైర్మన్, చైర్మన్ మెడికల్, హెల్త్ వింగ్ డిసిసి కరీంనగర్ డా ఆర్. వెంకటేశ్వర్లు సౌజన్యంతో జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొండగట్టు దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డీవో గీత, ఎంపిడిఓ వేణుగోపాల రావు, ఎంపీఓరాజగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు కనకట్ల నరేందర్, వంశిక, మమత, కాట్నపల్లి సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం వాణిశ్రీ, ఎస్ బి ఎం కోఆర్డినేటర్ రమేష్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లిని పచ్చల హారంగా తీర్చిదిద్దుతాను: ఎమ్మెల్యే రాగమయి

● ఆశా స్వచ్ఛంద సేవ సంస్థల కార్యక్రమాలు అభినందనీయం: కలెక్టర్ దివాకర్ టిఎస్
● వన మహోత్సవంపై వేలమంది విద్యార్థులతో మహా ర్యాలీ




**సత్తుపల్లి జూలై03(ప్రజా జ్యోతి)** సత్తుపల్లిని పచ్చల హారంగా తీర్చిదిద్ది,పర్యావరణాన్ని కాపాడతానని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దంపతులు వారి కుమార్తె ఆశ స్వచ్ఛంద సంస్థ తరఫున 77వ వన మహోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, డి.ఎఫ్.ఓ అనూస్ అగర్వాల్ హాజరైనారు. ఈ కార్యక్రమానికి వేల మంది విద్యార్థులు,భారీ ర్యాలీతో, జండాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చేరుకున్నారు. కలెక్టర్,ఎమ్మెల్యేలకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆశ స్వచ్ఛంద సంస్థ తరఫున ఇంత భారీ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని, విశేష ఆదరణ కలిగినారని, కొన్ని సంవత్సరాల నుంచి ఆశా పేరు మీదుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నడుపుతున్నారని, విద్యార్థులకు ఉచితంగా వైద్యం అందించడం, కొంతమంది విద్యార్థులను చదివించడం గొప్ప విషయమని, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయటం వారు చేసే కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. గ్రీనరీ విషయంలో ఇప్పటికి 24% మెరుగుపడిందని, ముందు ముందు కూడా ఇంకా మంచిగా ఈలాంటి కార్యక్రమాలు చేస్తే రాబోయే తరాలకు మంచి పచ్చదనాన్ని అందించిన వారము అవుతామని అన్నారు. అనంతరం శాసనసభ్యురాలు రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఆషా స్వచ్ఛంద సంస్థ తరఫున కొన్ని సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు జరుపుతున్నామని, ఈ కార్యక్రమాల ద్వారా పేద విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ,నోట్ బుక్స్ పంపిణీ, ఉచిత వైద్యం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని,ఈరోజు మా పాప చనిపోయిన రోజు కాబట్టి ఈ సేవా కార్యక్రమం చేయడం, ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో విద్యార్థులు హాజరు అవ్వటం, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేశారని తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందరి సమక్షంలో మొక్కలు నాటి, అక్కడినుండి పాత సెంటర్ వరకు వేల మందితో భారీ ర్యాలీ తీసి,ప్రజలకు వన మహోత్సవం విషయంపై అవగాహన కలిగేలా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎప్పుడో ఒకప్పుడు కాకుండా రెగ్యులర్ గా మనిషి కనీసం ఒక మొక్క నాటి దాని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే పర్యావరణానికి ఎంతో కొంత మేలు చేసిన వారం అవుతామని, పిల్లలు విషయంలో తల్లిదండ్రులు దగ్గర నిర్లక్ష్యంగా ఉంటున్నారని, కనపడే ప్రత్యక్ష దైవం తల్లిదండ్రులని, ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకుని మంచిగా చదవాలని, సెల్ఫోన్ కొంతమేరకు మాత్రమే చూడాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్ తరాలకు ఓజోన్ పొర పూర్తిగా పాడవుతుందని, సింగరేణి సహాయ సహకారాలు అందించాలని,సత్తుపల్లిని పచ్చల హారంగా తీర్చిదిద్దుతామని, ఫారెస్ట్ అధికారులు సహకారం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వారందరూ సక్రమంగా ఉంటే మంచి కార్యక్రమాలు చేయాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఆశ స్వచ్ఛంద సంస్థ తరఫున గత 15 సంవత్సరాలు నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని,విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్ ద్వారా మంచి ఎదుగుదల కనిపించిందని, భవిష్యత్తులో కూడా ఇంకా మంచి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, కమిషనర్ నరసింహ,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, నీరజ చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, ఐదు మండలాల ముఖ్య నాయకులు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్ లు, వేల సంఖ్యలో విద్యార్థులు, వెల్ది జగన్మోహన్రావు, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, అధ్యాపకులు, ఉపాధ్యాయులు విరివిగా పాల్గొన్నారు.









# మంత్రి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

- చారిత్రక ప్రదేశం ఏం పాపం చేసుకున్నామండి
- హైవే పై వాన నీరంతా పంట పొలాల్లోకి వస్తుంది
- "రెండేళ్లగా సాగు చేయకుండా వదిలేసిన రైతులు





**నేలకొండపల్లి, జూలై 3 ప్రజా జ్యోతి:** కోదాడ-ఖమ్మం హైవే సమస్యల పై రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం, ఆచార్లగూడెం, నేలకొండపల్లి పలు చోట్ల ఎన్.హెచ్. అధికారులు పర్యటించారు. చారిత్రక ప్రదేశం కలిగిన నేలకొండపల్లి కి ఎంట్రీ, ఎగ్జిట్ , లేకపోవటం వలన పర్యాటకులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. చారిత్రిక ప్రదేశం లో ఉన్న నేలకొండపల్లి ప్రజలు ఏం పాపం చేసుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంట్రీ.. ఎగ్జిట్ తప్పకుండా ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, సోమనబోయిన సాయినవీన్, సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు ఏటుకూరి రామారావు, అబ్దుల్ నబీ, ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా నాయకులు పసుమర్తి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. లేని పక్షంలో అవసరమైతే డిల్లీలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వారిని కలిసి ఫిర్యాదు లోని అంశాల పై చర్చించారు. సమస్యలను క్షేత్ర స్థాయిలో చూపించారు. సర్వీస్ రోడ్డు వెంట డ్రైనేజీ కట్టకపోవటంతో రోడ్డు పై వచ్చే వరద అంతా పంట పొలల్లోకి చేరి పంట నాశనం అవుతుందని...దీంతో గత రేండెళ్ల గా సాగు చేయకుండా రైతులు మానేశారని పసుమర్తి శ్రీనివాస్ వారికి వివరించారు. పలుమార్లు అధికారుల కు చెప్పినా పట్టించుకోకుండా రైతుల పట్ల వివక్ష చూపుతున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. సమస్యలపై పూర్తి స్థాయిలో ఆరా తీశారు. వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. నివేదిక ను జాతీయ రహాదారి అధారిటీ ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కోన్నారు,

## జూలై 4న శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జూలై 4న ఉదయం 9 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీ దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# చెత్త రిక్షాలతో రెక్కీ...! దేవాలయంలో చోరీ..

● తరిమిన గ్రామస్తులు



**నేలకొండపల్లి, జులై 3 ప్రజా జ్యోతి :**చెత్త ఏరుకునే వారే కదా అని నిర్లక్ష్యంగా ఉండకండి...రెక్కీ నిర్వహించి చోరీలకు యత్నిస్తున్నారు...ఇదే తరహా లో చోరీ చేసి పట్టుబడ్డ దొంగను గ్రామస్తులు తరిమిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా లో గత వారం రోజుల క్రితం చెత్త రిక్షా తో గ్రామానికి అపరిచితుడు వచ్చాడు. గ్రామస్తులతో చెత్త ఎరుకునే జీవించే వాడను అంటూ పరిచయం చేసుకుని... దేవాలయంలో నివాసం ఉంటున్నాడు. అందరని నమ్మించి శుక్రవారం దేవాలయం లో చోరీ యత్నించాడు. అది ఫలించకపోవటంతో... చివరకు దేవాలయంలో ఉన్న మైక్ సెట్ (యాంపిల్యర్) ను చోరీ చేశాడు. దానిని చెత్త రిక్షా తో వేసుకుని తీసుకెళున్నాడు...గ్రామస్తులకు అనుమానం వచ్చి రిక్షాను అడ్డుకుని తనీఖీ చేయటంతో చెత్త లో యాంప్లిపేయర్ కనిపించింది. దీంతో గ్రామస్తులు నిలదీయటంతో దొంగతనం ను ఒప్పుకున్నాడు. అందరి కాళ్ల పై పడి ప్రాధేయపడటంతో స్థానికులు ఇక్కడ కనిపించవద్దని ఊరి నుంచి తరిమేశారు. గ్రామంలో వారం రోజులు అనుమానంగా తిరిగినట్లు గ్రామస్తులు ఆరోపించారు. రెక్కీ నిర్వహించి...చోరీకి సాధ్యం కాక వదిలేసి ఉంటాడని గ్రామస్తుల మధ్య చర్చ సాగింది. అందుకే అనుమానితుల పట్ల అప్రమతండా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### యూరియా బుకింగ్ యాప్‌ను

# రైతులు వినియోగించాలి: కలెక్టర్ అంకిత్

● టేకులపల్లిలో విస్తృత పర్యటన
● పీఏసీఎస్, ఎస్ఐఆర్, కేజీబీవీ, జూనియర్ కళాశాల తనిఖీ




**టేకులపల్లి, జూలై 3,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం విస్తృతంగా పర్యటించి బొమ్మనపల్లి పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగులు, 9వ మైలు తండాలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, టేకులపల్లి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**యూరియా పంపిణీపై సమీక్ష**

బొమ్మనపల్లి పీఏసీఎస్‌లో యూరియా, ఇతర ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, రైతులు యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా నిల్వల వివరాలు తెలుసుకోవడంతో పాటు ముందస్తుగా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

**ఎస్ఐఆర్‌పై ఆదేశాలు**

9వ మైలు తండాలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరిని నమోదు చేయాలని, మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు.

**కేజీబీవీలో తనిఖీ**

కేజీబీవీ, జూనియర్ కళాశాలలో భోజన వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. పనిచేయని ఆర్వో ప్లాంట్‌ను వెంటనే మరమ్మతు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి విద్యా సౌకర్యాలు, హాస్టల్ వసతులు, అభ్యాస స్థాయిపై వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనలో తహసీల్దార్ వీరభద్రం, ఎంఈఓ జగన్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సైబర్ కేసులో నిందితురాలిని

# అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 15 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కేరళలోని త్రివేంద్రం పట్టణంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయమై ఆన్లైన్‌లోఎనమ్ అసెట్ మేనేజ్మెంట్ పోర్టఫోలి లిమిటెడ్ కంపెనీ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 15 లక్షల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో " 2లక్షల రూపాయిలు, అదేవిదంగా వివిధ రాష్ట్రాలలో 38 క్రైమ్ లింక్స్ కేసులలో సుమారు 3 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగిన అకౌంటు హోల్డర్ మరియు అడ్వకేట్ అయిన ఆర్యదాస్ శైలజ ,వయస్సు 34 సం: లు కేరళ లోని త్రివేంద్రం సిటీలో అరెస్టు చేసి ఖమ్మం కి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా తీసుకొచ్చి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,ఎస్సైలు రశీజిత్ కుమార్ ,విజయ్ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

### తొమ్మిదో మైలు తండాలో

# ఓటరు జాబితా సవరణపై ఎమ్మెల్యే సమీక్ష

● ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి
● గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక పూర్తి





**టేకులపల్లి, జూలై 03,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని తొమ్మిదో మైలు తండా గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం సందర్శించి పరిశీలించారు. కార్యక్రమం అమలు తీరును బీఎల్ఓను అడిగి తెలుసుకుని, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఎమ్మెల్యే, బీఎల్ఏలు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యంతో ముందుకు సాగితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు, కమిటీ సభ్యుల ఎన్నికను గ్రామ ప్రజలు, పార్టీ నాయకుల సమక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, సర్పంచ్ బానోత్ పూర్ణ, మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను

# ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, జూలై 3, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అవుల సత్యనారాయణ కుమార్తె శిరీష - సురేందర్ల వివాహము శుక్రవారం నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భానోత్ రామ్మూర్తి, జిల్లా నాయకురాలు పగడాల మంజుల, విష్ణువర్ధన్ రెడ్డి ,అడ్డగోడ ఐలయ్య ,సర్పంచులు మేదర వీర ప్రతాప్ టోనీ, మోతి వీరస్వామి , పూసం ఎల్లయ్య, బానోతు హీరాలాల్, భూక్య లాలు, కడియాల సుధాకర్ తదితరులు పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు.

### టేకులపల్లి నూతన ఎస్ఐ తిరుపతిని

# మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు




**టేకులపల్లి, జూలై 3 ప్రజాజ్యోతి:** టేకులపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కె. తిరుపతిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, భట్టి యువసేన ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, భట్టి యువసేన నాయకుడు నవీన్ కుమార్ దంతోజు తదితరులు ఎస్ఐతో సమావేశమై మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి పోలీసు--ప్రజల సమన్వయం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బాగయిత్ లో "ఇండబ్రో" లైవ్ చికెన్ షాపుకు వ్యతిరేకంగా స్థానికుల ఆందోళన

ఉప్పల్,జులై 3,(ప్రజాజ్యోతి) : ఉప్పల్ బాగాయిత్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న "ఇండబ్రో" లైవ్ చికెన్ షాపుకు వ్యతిరేకంగా స్థానిక నివాసితులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత మున్సిపల్ నాగిరెడ్డి ఏసీపీ టౌన్ ప్లానింగ్ అధికారులకు తమ అభ్యంతరాలను తెలియజేశారు. వినతిపత్రంలో లైవ్ చికెన్ షాపు వల్ల దుర్వాసన, ఈగల సమస్య, డ్రైనేజ్ వ్యవస్థ బ్లాక్ అయ్యే ప్రమాదం, అలాగే పరిసర ప్రాంతాల్లో పర్యావరణ కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. నివాస ప్రాంతంలో ఇటువంటి వ్యాపారాన్ని అనుమతించడం వల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటు ఉప్పల్ బాగాయిత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడా పాల్గొని, ప్రజల తరఫున తమ పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ ప్రాంతంలో లైవ్ చికెన్ షాపుకు అనుమతి ఇవ్వకుండా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ వినతిపత్రాన్ని అందజేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.

## నెలరోజుల పసికందు కిడ్నాప్ ఛేదన

### 72 గంట్లలోనే కిడ్నాపర్ల అరెస్ట్.. పాప సేఫ్
### వివరాలు వెల్లడించిన సిపి రమేశ్ రెడ్డి

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): నెలరోజుల పసికందు కిడ్నాప్ కేసును సైబరాబాద్ చందానగర్ పోలీసులు 72గంటల్లో ఛేదించారు. ఈ సందర్భంగా శుక్రవారం సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి రమేష్ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెల 30వ తేదీ అర్ధరాత్రి అనంతరం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నిద్రిస్తున్న మహిళ వద్ద నుంచి నెల రోజుల వయస్సు గల ఆడశిశువును కిడ్నాప్ చేసిన ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి..ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా తప్పిపోయిన, కిడ్నాప్‌కు గురైన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించే క్రమంలో ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని కేవలం 72 గంటల్లోనే కేసును ఛేదించి పాపను సురక్షితంగా రక్షించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన సాధిక మక్సూద్ అనే మహిళకు సంతానం లేకపోవడంతో పాపను అక్రమంగా తెప్పించుకునేందుకు కుట్ర పన్నినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. 'ఆమె బ్యూటీ పార్లర్‌లో పనిచేస్తున్న నిమ్మి జహాన్, రహనుమా అలీల సహాయం కోరింది. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డుపై నిద్రిస్తున్న కర్ణాటక కు చెందిన కుటుంబం వద్ద నుంచి పసికందును ఎత్తుకెళ్లి ఆటోలో ఎత్తుకెళ్లారు. ఈ శిశువును తీసుకురావడానికి కిడ్నాపర్లకు సాధిక మక్సూద్ రూ. 1.50 లక్షలు చెల్లించినట్లు విచారణలో తేలింది. అనంతరం పాపతో కలిసి కోల్‌కతాకు వెళ్లేందుకు రైల్వే టికెట్లు కూడా బుక్ చేసుకున్నప్పటికీ, వేగంగా స్పందించి వారిని అదుపులోకి తీసుకుని పాపను రక్షించాం' అని తెలిపారు. ఈ కేసులో ఏ1 మొహమ్మద్ జుబెర్, ఏ2 మొహమ్మద్ ఇర్ఫాన్, ఏ3 సాధిక మక్సూద్, ఏ4 నిమ్మి జహాన్, ఏ5 రహనుమా అలీలను అరెస్ట్ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్స్ శ్రీనివాస్, ఆర్ సి పురం ఏసీబీ వై శ్రీనివాస్ రావు, చందానగర్ సిఐ విజయ్ కుమార్, అమీన్పూర్ డిఐ భాస్కర్ తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## మైనార్టీ క్రిష్టియన్స్ కోసం పోర్టల్ ప్రారంభం

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తులను ప్రారంభించింది. ఈ మేరకు మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఓబీఎంఎంఎస్ పోర్టల్‌ను ప్రారంభించారు. అర్హులైన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుట్టు మిషన్, పెట్టీ బిజినెస్, బైక్, ఈ-బైక్ వంటి స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జులై 3 నుంచి జులై 18 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తామని వెల్లడించారు. హిళలు, యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా క్షఃఓఓ-ఃూ వ్యవస్థను రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

## ఉగ్రవాదాన్ని ఎగదోయడం మానుకోండి

న్యూఢిల్లీ,జూలై3(ప్రజాజ్యోతి): సింధు జలాల్లో తమ వాటా తీసుకొంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ పాక్ మంత్రి ముసాదిక్ మాలిక్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. దాయాది దేశం ఉగ్రవాదాన్ని ఎగదోయడం, ఉగ్ర కార్యకలాపాలను ప్రోత్సహించడం మానుకొనే వరకు సింధు జలాల నిలిపివేత కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఉగ్రవాదం విషయంలో తమ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని తేల్చి చెప్పింది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం చట్టబద్ధమైన నిబంధనలు కట్టుబడి ఉంటుందని తెలిపింది.

# అమాంతంగా పెరిగిన బంగారం ధర

మొదటిపేజీ తరువాయి..

నుంచి రూ. 2.45 లక్షలకు పెరిగింది. అంతర్జాతీయంగా పసిడి ధర ఔన్సు ఒక్కరోజులో 57 డాలర్లు పెరిగి 4,181 డాలర్లకు చేరుకోగా.. వెండి ఔన్సు 2.44 శాతం పెరిగి 62.45 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం, వెండి ధరలు ఇటీవల దిద్దుబాటుకు గురయ్యాయి. గరిష్ఠాల నుంచి దాదాపు 10 శాతం మేర పతనమయ్యాయి. దీంతో వీటి ధరలు మరింత పడతాయన్న అంచనాలతో చాలా మంది తమ వద్ద ఉన్న బంగారాన్ని సైతం విక్రయించారు. అయితే, అంతర్జాతీయంగా చోటుచేసుకున్న పరిణామాలు పసిడికి మళ్లీ డిమాండ్ కల్పించాయి. అమెరికాలో వడ్డీ రేట్లు పెంపుపై ఉన్న భయాలు పోవడం, డాలరు విలువ తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికాలో తాజాగా వెలువడిన నాన్ ఫామ్ పేరోల్ డేటా అంచనాల కంటే తక్కువగా నమోదు కాగా... ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతోందంటూ ఫెడ్ ఛైర్మన్ కెవిన్ వార్ష్ ఇచ్చిన సంకేతాలు వడ్డీ రేట్ల పెంపు భయాలను పోగొట్టాయి. దీంతో బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. అయితే, జులై 8న రాబోయే ఫెడ్ మినిట్స్ బంగారం ధరలను దిశా నిర్దేశం చేసే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్ల నిర్మాణం



మొదటిపేజీ తరువాయి..

కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి లోని విభాగాల వారీగా పనుల పురోగతిపై కూలంకషంగా చర్చించిన మంత్రి,చేపట్టిన కీలక పనులు ఏ దశల్లో ఉన్నాయో అధికారులను ఆరా తీశారు. మొదటి ఫేజ్ లో సుమారు 13వేల కోట్లతో 6092 కి.మీ రోడ్ల పనులు 34 ప్యాకేజీల్లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనుండగా..ఈ జూలై నెలలోనే 10 ప్యాకేజీల పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్యాకేజ్-2లో సుమారు 155 కోట్ల అంచనా వ్యయంతో 42కి.మీ పొడవుగల నల్లగొండ-మహబూబ్ నగర్ డబుల్ రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో పనుల్లో వేగం పెంచాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆశించిన స్థాయిలో లేవని,అయినా.. వర్షాకాలం పూర్తి అయిన తర్వాత మూడు షిఫ్టుల్లో రోడ్ల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణం కోసం నిష్ణాతులై, నిరంతరం ఫీల్డ్ లో ఉండే ఇంజనీర్లను ఎంపిక చేసి,ప్యాకేజీల వారిగా పనుల బాధ్యతలు అప్పజెప్పాలని,పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయించడం చీఫ్ ఇంజనీర్ల బాధ్యతేనని మంత్రి స్పష్టం చేశారు. ఈనెల 6న కరీంనగర్ జిల్లాలో చేపట్టే హ్యామ్, రోడ్ల పనులకు ఆ జిల్లా మంత్రులు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. అందుకు సంబంధిత ఏర్పాట్లు చూడాలని సి.ఈ లు బి.వి రావు,వసంత్ నాయక్ లను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు. ఃూజేంద్ర నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన హై కోర్టు భవనం,జడ్జిల నివాస సముదాయ భవనాల నిర్మాణాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని,నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 16 శాతం పనులు పూర్తయ్యాయని సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు వివరించగా....మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులు జరగాలని,అందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి, నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని మంత్రి వారిని ఆదేశించారు. అక్కడ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న ఇంజనీర్ల సంఖ్యను పెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 డిసెంబర్ నాటికి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అట్లాగే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి పనుల్లో ఇంకా వేగం పెరగాలని,ఇది కూడా డిసెంబర్ 2027 వరకు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. సనత్ నగర్ టిమ్స్ ప్రారంభానికి సిద్ధం అయిందని,అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్, నిమ్స్ విస్తరణ,వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణ పనులు వేగవంతం చేసి అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టుల్లో టెక్నికల్ నాలెడ్జ్ ఉండి,మనసుపెట్టి పనిచేసే కమిట్మెంట్ ఉన్న ఇంజనీర్లను నియమించాలనీ మంత్రి సూచించారు. ఈ వారం నుండే నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో ఆకస్మిక సైట్ విజిట్స్ చేస్తానని..పనుల పురోగతిలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తన దృష్టికి వస్తే, ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోనని,కఠిన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. బాసర,భద్రాచలం ఆలయ నిర్మాణ పనుల పురోగతి,గోదావరి పుష్కరాల కోసం ఆర్ అండ్ బి ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు..సంబంధిత ఆయా శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి తరుపున నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఈఎన్సి జయ భారతి,అన్ని విభాగాల సి.ఈ లు.. బి.వి రావు,రాజేశ్వర్ రెడ్డి,ధర్మారెడ్డి, వసంత్ నాయక్,వనజ, రాజేందర్,నర్సింగ్ రావు పలువురు ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖతో పిసిసిఎఫ్ వినయ్ కుమార్ భేటీ

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): రాష్ట్ర అటవీదళాల నూతన ప్రధాన సంరక్షణాధికారి (పిసిసిఎఫ్)గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్ శుక్రవారం అటవీ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖను జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అటవీ సంపద పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపు, జీవ వైవిధ్య సంరక్షణ, సామాజిక అటవీ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించడం, ప్రభుత్వ లక్ష్యాలు, అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, తదితర అంశాలపై వీరిరువురు సమగ్రంగా చర్చించారు. అటవీ సంపదను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సురేఖ పిసిసిఎఫ్ కు సూచించారు. అటవీ శాఖ కార్యక్రమాల అమలులో సాంకేతికత వినియోగం, అటవీ రక్షణ చర్యల బలోపేతం, పచ్చదనం పెంపుదల, అటవీ అభివృద్ధికి సంబంధించిన కార్యాచరణను మరింత వేగవంతం చేయాలని మంత్రి వినయ్ కుమార్ కు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అటవీ శాఖ పూర్తి నిబద్ధతతో పనిచేస్తుందని పీసీసీఎఫ్ వినయ్ కుమార్ ఈ సందర్భంగా మంత్రికి హామీ ఇచ్చారు. అడవుల సంరక్షణకు అహర్నిశలు కృషి చేస్తూ, అటవీ సంపదను కాపాడుతున్న అటవీ అధికారులు, సిబ్బందికి ప్రతి ఏటా అవార్డులు, నగదు ప్రోత్సాహకాలు అందించేలా చర్యలు చేపట్టినందుకు గాను పిసిసిఎఫ్ వినయ్ కుమార్ మంత్రి సురేఖ గారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అటవీ రంగంలో ఈ చర్య మైలురాయిగా నిలుస్తుందని, అటవీ సిబ్బంది సేవలకు ప్రభుత్వం ఇస్తున్న గౌరవానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు. పదవీ విరమణ తర్వాత తనను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ పిసిసిఎఫ్ సువర్ణను మంత్రి కొండా సురేఖ చీరతో సత్కరించి, అభినందించారు. అటవీ శాఖకు ఆమె అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. పదవీవిరమానంతర జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

## పాకిస్థాన్‌లో లోయలో పడ్డ బస్సు

మొదటిపేజీ తరువాయి..

ట్రామా సెంటర్‌కు తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను



పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇటీవల జరిగిన అత్యంత ఘోర రోడ్డు ప్రమాదాల్లో ఇదీ కూడా ఒకటని అధికారులు తెలిపారు. సాంకేతిక లోపంతో ఓ బస్సు ఆగిపోయిందని, దీంతో అందులోని ప్రయాణికులను కూడా ఈ బస్సులోకి ఎక్కించారని అధికారులు చెప్పారు. దీంతో బస్సు ప్రయాణికులతో నిండిపోయిందన్నారు. ఈ ప్రమాదం జరిగిన బస్సు.. 36 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి బయలుదేరిందని పేర్కొన్నారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభమైందని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

## వెంటవెంటనే రైతుభరోసా నిధుల విడుదల

మొదటిపేజీ తరువాయి..

4 నుంచి 5 ఎకరాల భూమి ఉన్న రైతులకు రూ. 1,188 కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఈ విడతలో 4.41 లక్షల మంది రైతులు లబ్ధి పొందినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటివరకు



మొత్తం 65.76 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని మంత్రి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి..

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల నటన అద్భుతం

తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని సంజయ్ అన్నారు.

# సవాళ్లు విసరడం.. పారిపోవడం అలవాటే

హైదరాబాద్,జూలై 3(ప్రజాజ్యోతి): ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసరడం, పారిపోవడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. మంత్రులు



కూడా అదేతరహాలో ఉన్నారని మండిపడ్డారు. ఇందుకు తాజాగా మంత్రులు వ్యవహరించిన తీరే నిదర్శనమని అన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరి తోక ముడిచిన కాంగ్రెస్ మంత్రుల డొల్లతనం బయట పడిందని , మంత్రులు పోలీసులను అడ్డంపెట్టుకొని పారిపోయారని ఆరోపించారు. గతంలో సవాల్ చేసిన రేవంత్ రెడ్డి ప్రెస్‌క్లబ్‌ను కల్లు కాంపౌండ్‌తో పోల్చి పారిపోగా , కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మూడు నెలల్లోనే మల్కాజీగిరి ఎంపీగా పోటీ చేశారని ఎద్దేవా చేశారు. ఉద్యమం జరిగినప్పుడు గుర్తుకు రాని గన్‌పార్క్ కాంగ్రెస్ మంత్రులకు ఇప్పుడు గుర్తొచ్చిందా ? అంటు ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రులు అహంకారంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వద్ద సమాధానం లేనప్పుడే ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేస్తారని మండిపడ్డారు. ఏదేని సమస్యపై రేవంత్ రెడ్డి డిఫెన్స్ లో పడగానే బండి సంజయ్ తెరపైకి వస్తాడని, బండి సంజయ్ డిఫెన్స్ లో పడగానే ముఖ్యమంత్రి తెరపైకి వస్తాడని విమర్శించారు. అమృత్ టెండర్ లో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి కుంభకోణంపై కేంద్రానికి లేఖ రాస్తే చర్యలు ఎందుకు తీసుకోలేదని వేముల ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణం జరిగిందని కేంద్రానికి లేఖ రాస్తే ఇంతవరకు చర్యలే లేవని అన్నారు. కేటీఆర్ హరీష్ రావు సెగకు మంత్రులు ఒక్కొక్కరు బయటకు వస్తున్నారని, ఇక ముందు ఇలాంటివి చాలా జరుగుతాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలతో సింగరేణిలో బొగ్గు మాయం పై మంత్రి భట్టి విజిలెన్స్ విచారణకు ఆదేశించారని వెల్లడించారు. అప్పులపై, గురుకులాల్లో జరిగిన అవినీతిపై చర్చకు స్వయంగా సవాల్ విసిరిన కాంగ్రెస్ మంత్రులు, చర్చకు హాజరు కాకుండా వెనక్కి పారిపోవడం వారి పిరికితనానికి నిదర్శనం అన్నారు. చర్చ కోసం తెలంగాణ భవన్‌కు చేరుకున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, ఘన్ పార్క్‌కు బయలుదేరిన మాజీ మంత్రి హరీష్ రావును, అలాగే ఇతర ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్‌లను వందలాది మంది పోలీసులతో అడ్డుకోవడం, నిర్బంధించడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, కక్షసాధింపు పాలనకు పరాకాష్ట అన్నారు. అప్పులపై నిజంగా చర్చించే ధైర్యం ఉంటే పూర్తి స్థాయిలో అసెంబ్లీలో చర్చ నిర్వహించాలి. చర్చ కు కేసీఆర్ అవసరం లేదు. ఎంతమంది మంత్రులు వచ్చినా కేటీఆర్, హరీష్ రావు లెక్కలతో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. చర్చకు రమ్మని సవాల్ విసిరి, చర్చకు వచ్చిన ప్రతిపక్ష నాయకులను పోలీసులతో అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ మంత్రులు భయపడి పారిపోయారనే విషయం స్పష్టమైంది. సవాల్ విసరడం, చివరకు తోక ముడవడం కాంగ్రెస్ మంత్రులకు అలవాటుగా మారింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సతీమణిని అఘామేఘాల మీద ప్రాధాన్యత లేని శాఖలకు బదిలీ చేయడం ప్రభుత్వం ఎంత భయపడుతోందో వెల్లడిస్తోంది. ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమేనని అన్నారు. తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పిన మంత్రి జూపల్లి కృష్ణారావు భవన్ కి రాకుండా ఘన్ పార్క్ కి రమ్మంటే అక్కడికి కూడా వద్దకు వెళ్లేందుకు బయలుదేరిన కేటీఆర్‌ను కూడా పోలీసులతో అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని బయటపెడుతోంది. బిఆర్ఎస్ నాయకులు పై అక్రమ కేసులు, అరెస్టులు, నిర్బంధాలతో భయపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఎన్ని నిర్బంధాలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆపేది లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పూర్తిగా విఫలమయ్యారు. రాష్ట్ర సమస్యలను పరిష్కరించడంలో చేతులెత్తేసి, రాజకీయ కక్షసాధింపులకే పరిమితమయ్యారు. కాంగ్రెస్ మంత్రులు ప్రజా పాలనను గాలికి వదిలేసి అవినీతిలో మునిగిపోయారని వేముల విమర్శలు గుప్పించారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967